APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



## రుణమాఫీపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు!

2లో



## నేడు వైఎస్ షర్మిల పుట్టిన రోజు

2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 17-12-2024 | సంపుటి : 15 | సంచిక : 158 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

# పాతబిల్లుల పంచాయితీ!



- సర్పంచుల బిల్లులపై అధికార, ప్రతిపక్షాల మాటల యుద్ధం
- బిల్లులివ్వకుండా గోస పెడుతున్నారన్న తన్నీరు హరీశ్‌రావు
- బిల్లులు రాక సర్పంచ్ ఇల్లు కుదువ పెట్టాడన్న పల్లా
- పెండింగ్ పెట్టింది బీఆర్ఎస్సేనన్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి
- సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులపై మంత్రి అనసూయ సెటైర్లు
- మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్!

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం ఉదయం తిరిగి ప్రారంభమయ్యాయి. సభ మొదలైన తర్వాత సర్పంచుల పెండింగ్ బిల్లుల అంశం సభలో చర్చకు వచ్చింది. ఈ అంశంపై సభలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నడిచింది. అయితే మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటీసీలకు పెండింగ్ బిల్లులు చెలించడంపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ రానందుకు నిరసనగా అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వాకౌట్ చేశారు.

**సర్పంచులను గోస పెడుతున్నారు : హరీష్ రావు**

సర్పంచులకు బిల్లులు ఇవ్వకుండా గోస పెడుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. గవర్నర్‌ను వెళ్లి కలవాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. 19 గ్రామ పంచాయితీ లకు అవార్డు తెచ్చిన ఘనత కేసీఆర్ దే అని తెలిపారు. అయితే హరీష్ రావు ప్రసంగానికి కాంగ్రెస్ ఎమ్మెల్యే లు అడ్డు తగిలే ప్రయత్నం చేశారు. దీంతో మాజీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలకు ఇచ్చిన శిక్షణ ఇదేనా అధ్యక్ష అంటూ హరిష్ రావు సెటైర్ విసిరారు. ఆ తరువాత మాజీ మంత్రి తిరిగి మాట్లాడుతూ తెలంగాణకు వెళ్తే చికెన్ గున్యా వస్తుందని అమెరికా ఆ దేశ పౌరులను హెచ్చరించిందని ఆ పరిస్థితికి పల్లెలను తెచ్చారని మండిపడ్డారు. పంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వడం లేదన్నారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించడం లేదనిఎంపీటీసీ, జెడ్పీటీసీలకు పెన్షన్స్ ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పారని తెలిపారు. పెన్షన్స్ ఏమో గాని అసలు వేతనాలే ఇవ్వడం లేదని హరీష్‌రావు విమర్శించారు.



**బిల్లులు రాక సర్పంచ్ ఇల్లు కుదువ : పల్లా**

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లి సర్పంచ్ బిల్లులు రాక ఇల్లును

మిగతా 2వ పేజీలో...

# బీజేపీ పెద్ద ప్లానే!

- రెండు తెలుగు రాష్ట్రాలపై కన్ను
- తన మార్క్ రాజకీయం షురూ!
- సీఎంలు బాబు, రేవంత్ అలర్ట్
- దక్షిణాదిలో పాగా వేసేలా స్కెచ్
- స్పీడ్ పెంచిన కమలనాథులు
- బీసీ సమీకరణపై భారీ ఆశలు
- తెలంగాణ రాష్ట్రంపై తొలి గురి
- ఏపీలో సరికొత్త వ్యూహంపై దృష్టి
- ఆ పనిలోనే మోదీ, షా ద్వయం



**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలుగురాష్ట్రాల్లో బీజేపీ తన మార్క్ రాజకీయం మొదలుపెట్టింది. జమిలి దిశగా కేంద్రంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లోనూ ఈ సారి తమ బలం చాటుకోవటం మోదీ -షా ద్వయానికి ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. ప్రతీ అడుగు వ్యూహాత్మకంగా వేస్తున్నారు. అందులో భాగంగా తెలుగు రాష్ట్రాల్లోనూ కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికలే లక్ష్యంగా తాజా కసరత్తు జరుగుతోంది. కీలక నియమాకాలకు సిద్ధం అవుతోంది.





**ఉభయ తెలుగు రాష్ట్రాల్లో స్పీడ్ పెంచిన బీజేపీ**

బీజేపీ నాయకత్వం ఏపీ,తెలంగాణ రాష్ట్రాల్లో గేర్ మార్చుతోంది. ఏపీలో కూటమిగా బీజేపీలో ఒంటరిగా రెండు రాష్ట్రాల్లో సాధించిన ఫలితాలతో భవిష్యత్ పైన మరింత అంచనాలు పెరిగాయి. దీంతో, రెండు రాష్ట్రాల్లో కీలకమైన సామాజిక సమీకరణాలను పరిగణలోకి తీసుకొని కొత్త నిర్ణయాలు తీసుకుంటోంది. తెలంగాణ, ఏపీలో బీజేపీ నూతన అధ్యక్షుల నియామకం మొదలు కొత్త లక్ష్యాల వరకు బీజేపీ కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. వచ్చే సంక్రాంతి నాటికి రెండు తెలుగు రాష్ట్రాల్లో కొత్త అధ్యక్షులను నియమించనుంది.రెండు రాష్ట్రాల్లో కొత్త అధ్యక్షుల ఎంపిక పైన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

**తెలంగాణలో బీసీ ఆశలతో...**

తెలంగాణలో బీజేపీ బీసీ సమీకరణ పైన ఎక్కువగా ఆశలు పెట్టుకుంది. కొత్తగా బీసీ నేతకే పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఇవ్వటం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఎంపీగా కొనసాగుతున్న ఎంపీ వైపు మొగ్గు చూపుతున్నట్లు

మిగతా 2వ పేజీలో...

# విడి(గా)పోయారా?!

- ఢిల్లీకి విడివిడిగా సీఎం, డిప్యూటీ సీఎం భట్టి!
- ఎవరికి వారు వెళ్లడం వెనుక ఆంతర్యమేంటి?
- మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో వేర్వేరుగా టూర్లు
- సీఎం కంటే ముందు భట్టి ఢిల్లీకి ఎందుకెళ్లినట్టు?
- రేవంత్‌కు రాహుల్ ఎందుకు కలవనివ్వనట్లు?
- ఈ ప్రచారాన్ని కొట్టిపారేస్తున్న గాంధీభవన్
- కాంగ్రెస్‌లో ఎప్పుడేం జరిగినా ఆశ్చర్య పోనవసరం లేదంటున్న రాజకీయ విశ్లేషకులు



**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా కలిసే వెళ్లేవారు. ఎవరిని కలవాలన్నా ఒకే కారులో తిరిగేవారు. హైదరాబాద్‌కు కూడా ఆ ఇద్దరు కలిసే వచ్చేవాళ్లు. కానీ ఇప్పుడు అలా జరగలేదు. ఒకరు ముందు ఢిల్లీకి వెళ్లి వచ్చాక మరొకరు పయనమయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క కలిసి ఢిల్లీకి వెళ్లే సంప్రదాయానికి ఎందుకు బ్రేక్ పడింది. ముఖ్యమంత్రి కంటే ముందు భట్టి ఢిల్లీకి ఎందుకు వెళ్లి వచ్చినట్టు? రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ ఎందుకు అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదు. అసలు కాంగ్రెస్‌లో ఏం జరుగుతోంది? ఏం జరగబోతోంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విడివిడిగా ఢిల్లీకి వెళ్లడం తెలంగాణ రాజకీయాల్లో ఉత్కంఠను రేపింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి రేవంత్, భట్టి పదుల సంఖ్యలో కలిసి ఢిల్లీకి వెళ్లారు. ఒకే విమానం ఎక్కేవారు. అక్కడ ఒకే కారులో నేతల ఇళ్లకు, ఆఫీసులకు వెళ్లేవారు. ఏఐసీసీ పెద్దలు సోనియా, రాహూల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ ఇలా ఎవరిని కలవాలన్నా రేవంత్, భట్టి కలిసే వెళ్లేవారు. ప్రధాన మంత్రి మోదీని సైతం జంటగానే వెళ్లి కలిశారు. ఇక కేంద్ర మంత్రులను కలిసిన చాలా సందర్భా ల్లోనూ ఇదే సంప్రదాయం కొనసాగింది. కానీ ఇప్పుడు ఆ సంప్రదా యానికి బ్రేక్ పడింది. ఈసారి సీఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లకముందే భట్టి విక్రమార్క వెళ్లి వచ్చారు. ఢిల్లీలో రాహూల్ గాంధీతో సమావేశమై రాష్ట్రంలోని తాజా పరిణామాలను వివరించడం తో పాటు మంత్రి వర్గ విస్తరణ,

మిగతా 2వ పేజీలో...

# అప్పుల మీద చర్చిద్దాం!

- బీఆర్ఎస్‌కు డిప్యూటీ సీఎం భట్టి సవాల్
- పాత అప్పులు తీర్చడానికే కొత్తగా అప్పులు
- పదేళ్లలో బీఆర్ఎస్ 7లక్షల కోట్ల అప్పులు
- వ్యవసాయానికి ఏడాదిలో రూ.50,953 కోట్ల వ్యయం
- రాష్ట్రంలో కొత్తగా నాలుగు విమానాశ్రయాలు ఏర్పాటు
- విలేకరుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి వెల్లడి



**ఖమ్మం, నీలగిరివార్త ప్రతినిధి :**
రాష్ట్ర ఆర్థిక, అప్పుల పరిస్థితిపై ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా తప్పుడు ప్రచారం చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఫైర్ అయ్యారు. ఆదివారం ఖమ్మం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 10 సంవత్సరాల కాలంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన 7,11,911 కోట్ల రూపాయల అప్పులకు సంబంధించి తమ దగ్గర పక్కా లెక్కలు ఉన్నాయని తెలిపారు. నేడు తాము అప్పులు చేసినట్లుగా ఆ పార్టీ ప్రచారం చేయడం సరికాదని అన్నారు. బీఆర్ఎస్ సర్కార్ తినడానికి అప్పులు చేస్తే.. వారు చేసిన అప్పులకు వడ్డీలు కట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు

మిగతా 2వ పేజీలో...

# ఆజంజాహి స్థలం కబ్జా!

- వరంగల్‌లో ప్రముఖ బట్టల వ్యాపారికి ధారాదత్తం
- కార్మికులు పైసాపైసా పోగేసి సమకూర్చుకున్న స్థలం అది
- అప్పనంగా కట్టబెట్టడంలో అధికార పార్టీ ముందడుగు
- గతంలో ఇదే వ్యాపారికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మద్దతు
- ఈ బాగోతంపై ఫిర్యాదు చేయించిన కాంగ్రెస్ నాయకులు
- ఇప్పుడు దగ్గరుండి వ్యాపారికి అండగా పూజల నిర్వహణ

2లో



# పరువు గోవింద!

- వీధికెక్కిన గోవిందరాజుల స్వామి ఆలయ అర్చకుల పంచాయితీ
- మితిమీరిన రాజకీయ జోక్యంతో అయ్యగార్ల మధ్య విభేదాలు
- వివాదంపై చోద్యం చూస్తున్న దేవాదాయ శాఖ అధికారులు
- దేవాదాయ శాఖ మంత్రి సొంత నియోజకవర్గంలోనిదీ పరిస్థితి.

2లో



# సత్తుపల్లికి ఎర్రదండు!

- రేపు సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా 22వ మహాసభలు
- 18, 19 సత్తుపల్లిలో నిర్వహణకు ఏర్పాట్లు
- 600 మందికి పైగా ప్రతినిధులు, పరిశీలకులు
- హాజరుకానున్న బీవీ రాఘవులు, తమ్మినేని
- సీపీఐ (ఎం) అంటేనే పోరాటాలకు మారుపేరు
- పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు

**ఖమ్మం, నీలగిరివార్త ప్రతినిధి :**
సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా 22వ మహాసభలు సత్తుపల్లి పట్టణంలో ఈనెల 18, 19 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. మొత్తం ఈ మహాసభలకు 600 మందికి పైగా ప్రతినిధులు, పరిశీలకులు హాజరవుతారని చెప్పారు. సీపీఐ (ఎం) అంటేనే నిత్యం పోరాటాలని తెలిపారు. భవిష్యత్తు ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించుకునేందుకు ప్రతి మూడేళ్లకోసారి గ్రామం నుంచి జాతీయ స్థాయి వరకు మహాసభలు నిర్వహించి, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునే సంస్కృతి ఒక్క సీపీఐ (ఎం) పార్టీకే ఉందని స్పష్టం చేశారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నున్నా మాట్లాడారు. ఈ మహాసభలకు సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని



మిగతా 2వ పేజీలో...



## బీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గిస్తుందా!

- ప్రత్యేక ప్రణాళికను అనుసరిస్తారా..?
- పార్లమెంట్‌లో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి ప్రశ్న

2లో

# పరువు గోవింద!






- వీధికెక్కిన గోవిందరాజుల స్వామి ఆలయ అర్చకుల పంచాయితీ
- మితిమీరిన రాజకీయ జోక్యంతో అయ్యగార్ల మధ్య విభేదాలు
- వివాదంపై చోద్యం చూస్తున్న దేవాదాయ శాఖ అధికారులు
- దేవాదాయ శాఖ మంత్రి సొంత నియోజకవర్గంలోనిదీ పరిస్థితి.

**వరంగల్‌బ్యూరో - నీలగిరివార్త :**
వరంగల్ నగరంలోని ప్రసిద్ధ గోవిందరాజుల గుట్ట ఆలయంలో అర్చకుల మధ్య వివాదం గతి కొద్ది రోజులుగా నడుస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే కొండా సురేఖ ప్రాతినిధ్యం వాయించడంతోపాటు దేవాదాయ శాఖ మంత్రి కావడంతో ఈ దేవాలయంపై ప్రత్యేక దృష్టి సారించి పలు అభివృద్ధి పనులకు అంకురార్పణం చేశారు. ఈ ఆలయంకు కొన్ని సంవత్సరాల నుండి అర్చకులు వంతులవారిగా పూజలు నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలో గత కొన్ని రోజులుగా ఈ ప్రాంతంకు సంబంధించిన కార్పొరేటర్ ఆలయ విషయంలో తల దూరుస్తూ పలు విభేదాలకు కేంద్ర బిందువు అవుతున్నట్లు సమాచారం. ఈ విభేదాలు ఆలయ అధికారి దృష్టికి మరియు సంబంధిత శాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన పని కూడా ఎలాంటి మార్పు రాకపోవ డంతో అర్చకులు సోమవారం వర్గాలుగా విడిపోయి ఒకరిపై ఒకరు పత్రికా సమావేశాలు నిర్వహించి ఒకరిని ఒకరు నిందించుకునే స్థాయికి దిగజారారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు కలగజే సుకొని ఆలయ నిర్వహణలో రాజకీయపరమైన జోక్యం లేకుండా అభివృద్ధి పదంలో ముందుకు పో యాలా చూడాలని అర్చకులు విన్నపించుకుంటున్నారు.

# అప్పుల మీద చర్చిద్దాం!

**మొదటిపేజీ తరువాయి..**
చేసిందని క్లారిటీ ఇచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రూ.54, 118 కోట్లు అప్పులు చేయగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలకు మొత్తం 66,782 కోట్ల రూపాయలు బ్యాంకులకు కట్టామన్నారు. అసెంబ్లీ లో ఎవరు ఎన్ని అప్పులు చేశారో చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు వ్యవసాయానికి, రైతుల కోసం నేరుగా 50,953 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని వివరించారు. రైతు భరోసా కు 7625 కోట్లు, రైతు రుణమాఫీకి 21 వేల కోట్ల రూపాయలు, రైతు బీమా ప్రీమియం చెల్లింపుకు 1514 కోట్ల రూపాయలు, ఫర్ డ్రాప్ మోర్ క్రాప్ కొరకు 40 కోట్ల రూపాయలు రైతులకు విత్తనాల సరఫరా నిమిత్తం 36 కోట్ల రూపాయలు, వ్యవసాయ పంపుసెట్లకు ఇస్తున్న సబ్సిడీకి 11,270 కోట్ల రూపాయలు, వ్యవసాయానికి కావలసిన సాగునీరు (ఇరిగేషన్) పనుల కోసం 9,795 కోట్లు, మొత్తం 50, 953 కోట్ల రూపాయలను ఖర్చు చేసి నిబద్ధత చాటుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమల విస్తరణ కోసం ప్రజా ప్రభుత్వం కొత్తగూడెం రామగుండం ఆదిలాబాద్ వరంగల్ ప్రాంతాల్లో విమానాశ్రయాలను ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

# బీజేపీ పెద్ద ప్లానే!

**మొదటిపేజీ తరువాయి..**
తెలుస్తోంది. తెలంగాణలో ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలన్న పట్టుదలతో ఉన్న బీజేపీ అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల సమయం లో అమలు చేసిన సమీకరణాలు కొంతమేర కలిసి వచ్చాయి. రాష్ట్ర పార్టీలో నెలకున్న అంతర్గ త విభేదాలను పరిష్కరించి నేతలను సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ బీఆర్ఎస్ ను సమర్థవంతంగా ఎదుర్కొనే నేత వైపు బీజేపీ మొగ్గు చూపుతోంది. ఇందు కోసం ఇద్దరు బీసీ నేతలు, ఒక ఓసీ నేత పేరు తుది పరిశీలనలో ఉన్నాయి.

**ఏపీలో సరికొత్త వ్యూహాలకు మోదీ,షా పదును**
ఏపీలో ప్రస్తుతం టీడీపీ, జనసేనతో కలిసి ప్రభుత్వంలో బీజేపీ భాగస్వామిగా ఉంది. కానీ, సొంతంగా పార్టీ బలం పెంచుకొని వచ్చే ఎన్నికల నాటికి ఎదగాలనేది బీజేపీ నేతల లక్ష్యం. ఇందు కోసం రాష్ట్రంలో సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకుంటూ రాష్ట్ర పార్టీ కొత్త అధ్యక్షుడిగా ఎవరిని ఎంపిక చేయాలన్న ఆలోచనల్లో ఉన్నట్లు తెలుస్తోంది. ఒక రెడ్డి, మరో బీసీ నేత పేరు ప్రముఖంగా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం పొత్తున్నా భవిష్యత్ రాజకీయాలపై ఫోకస్ పెట్టిన బీజేపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆరెస్సెస్ బీజేపీకీలక భూమిక పోషించేలా కార్యాచరణ సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. దీంతో, రెండు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు గా ఉన్న చంద్రబాబు, రేవంత్ బీజేపీ వ్యూహాలను గమనిస్తూ అలర్ట్ అవుతున్న పరిస్థితి గోచరిస్తున్నదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# సత్తుపల్లికి ఎర్రదండు!

**మొదటిపేజీ తరువాయి..**
సుదర్శన్, సాయిబాబు హాజరవుతారని వివరించారు. మహాసభల ప్రారంభానికి ముందు సత్తు పల్లి డివిజన్ కార్యాలయం నుంచి మహాసభల ప్రాంగణం వరకు ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. గ్రామ శాఖ నుంచి జాతీయ స్థాయి వరకు ప్రతి మూడేళ్లకోసారి మహాసభలు నిర్వహించి కార్యవర్గాన్ని ఎన్నుకునే ఆనవాయితీ దేశంలో సీపీఐ(ఎం) పార్టీకి మాత్రమే ఉందన్నారు. దీనిలోభాగంగా ఖమ్మం జిల్లాలో 516 శాఖ మహాసభలు, 28 మండల, పట్టణ మహాసభలు, ఐదు డివిజన్ మహాసభలు నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు చెప్పారు.

**నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు**
సీపీఐ (ఎం) అంటేనే పోరాటాలు.. ప్రతి మూడేళ్లకోసారి నిర్వహించే మహాసభల్లో ఉద్యమాల రూపకల్పనపై కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. గడచిన మూడేళ్లలో సీపీఐ (ఎం) నిర్వహించిన ముఖ్యమైన పోరాటాల గురించి వివరించారు. 2022 అక్టోబర్ లో అశ్వారావుపేట - అదిలాబాద్ వరకు రోడ్లు దిగ్బంధించి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మెడలు వంచి జిల్లాలో 8 వేల పోడు పట్టాలు సాధించుకున్నామని గుర్తుచేశారు. ల్యాండ్ పూలింగ్ లో భాగంగా ప్రజల నుంచి తీసుకున్న 820 ఎకరాల భూములను కాపాడగలిగామని చెప్పారు. 350 గ్రామాల్లో కూలి పోరాటాలు నిర్వహించామని తెలిపారు. నాగపూర్ టు అమరావతి, దేవరపల్లి - ఖమ్మం, సీతారామ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం జరిపిన భూసేకరణ ద్వారా నిర్వాసితులకు తగిన పరిహారం ఇప్పించడంలో సీపీఐ (ఎం) కృషి ఎనలేనిదని చెప్పారు. జిల్లాలో 3.78 లక్షల మంది రైతులకుగాను 1.20 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేయడంపై పోరాటాలు నిర్వహించామని తెలిపారు. దేశంలో మతతత్వానికి వ్యతిరేకంగా సీసీఏ, ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక ద్వారా 40 పైగా సెమినార్లు నిర్వహించామన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల్లో భాగంగా 232 కేంద్రాల్లో సభలు నిర్వహించినట్లు చెప్పారు. 2022లో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఖమ్మంలో నిర్వహించినట్లు చెప్పారు. సభలకు లక్ష మందిని సమీకరించి, ఖమ్మానికి 5 వైపుల నుంచి 30 వేల మందితో ఎరుపు ర్యాలీ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ముఖ్యఅతిథిగా హాజరైనట్లు తెలిపారు. ఇవేకాక ధరల పెంపు, పన్నుల పెంపు, బడ్జెట్లో జిల్లాకు తగిన కేటాయింపులు లేకపోవడాన్ని నిరసిస్తూ ఉద్యమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు, జర్నలిస్టుల సమస్యలపైనా సీపీఐ (ఎం) పోరాటాలు నిర్వహించిందన్నారు. 400 కేంద్రాల్లో సీతారాం ఏచూరి సంస్మరణ సభలు నిర్వహించామని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు నతనడకన సాగుతుండటం, రూ.2వేల కోట్ల అంచనా వ్యయంతో మొదలై నేడు రూ 20 వేల కోట్లకు చేరినా ప్రాజెక్టు అందుబాటులోకి రాకపోవడంపై ఉద్యమాలు నిర్వహించామన్నారు.

# విడి(గా)పోయారా?!

**మొదటిపేజీ తరువాయి..**
నామినేటెడ్ పోస్టుల భర్తీపై చర్చించి నట్లు సమాచారం. ఇటు బంధువుల పెళ్లికి రాజస్థాన్ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి అటు నుంచి ఢిల్లీకి వచ్చే సరికి భట్టి విక్రమార్క ఢిల్లీ టూర్ ముగించుకొని హైదరాబాద్ వచ్చేశారు. ఇదే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది.

**కులగణన టైం నుంచే ఈ అనూహ్య పరిణామం!**
అసలే కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుంది. విజయోత్సవాలను చాలా గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకుంది. వాటి వివరాలతో పాటు మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ, కులగణన వంటి ముఖ్యమైన అంశాల్ని అధిష్టానం పెద్దలకు వివరించాల్సి ఉంది. ఇలాంటి కీలక టైమ్‌లో రేవంత్, భట్టి విడివిడిగా ఢిల్లీకి ఎందుకు వెళ్లారన్నదానిపైనే చర్చ జరుగుతోంది. మరీ ముఖ్యంగా మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ వంటి అంశాలపై అధిష్టానంతో చర్చించాల్సి ఉంది. అయితే రేవంత్ రెడ్డి కంటే ముందే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఒక్కరే



రాహుల్ గాంధీని కలిసి ఈ అంశాలపై చర్చించడం అసక్తికరంగా మారింది. అందులోను సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ మొదలయ్యే సమయానికి భట్టి విక్రమార్క హైదరాబాద్ వచ్చేశారు. దీంతో అధిష్టానం పెద్దలతో చర్చించాల్సిన మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టులభర్తీ వంటి అంశాల్లో సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టికి ఏకా భిప్రాయం కుదరలేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి క్యాబినెట్‌లో చోటు కోసం ఎవరికి వారు తమ తమ వర్గాల ఎమ్మెల్యేల పేర్లను అధిష్టానానికి సిఫార్సు చేస్తున్నారని తెలుస్తోంది. ఈ కారణంగానే సీఎం రేవంత్ రెడ్డి కంటే ముందే భట్టి విక్రమార్క ఢిల్లీ వెళ్లి రాహుల్ గాంధీని కలిశారని టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉండగా గతంలో ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కూడా దొరకలేదట. ఇక చేసేదేమిలేక రేవంత్ సైలెంట్‌గా తిరిగొచ్చారు. కానీ ఇప్పుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు రాహుల్ అడగ్గానే అపాయింట్‌మెంట్ ఇచ్చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఏం జరుగుతుందనే ఉత్కంఠ మొదలైంది.

**ఈ ప్రచారాన్ని కొట్టిపారేస్తున్న గాంధీభవన్**
ఐతే ఈ ప్రచారాన్ని గాంధీ భవన్ వర్గాలు కొట్టిపారేస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత కార్యక్రమాలు, షెడ్యూల్ వల్లే ఈసారి భట్టితో కలిసి వెళ్లలేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఏదీ ఏమైనా కాంగ్రెస్‌లో ఎప్పుడు ఏ తుఫాన్ వచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదంటున్నారు రాజకీయవిశ్లేషకులు.

# ఆజంజాహి కార్మిక భవన స్థలం కబ్జా!





- వరంగల్‌లో ప్రముఖ బట్టల వ్యాపారికి ధారాదత్తం
- కార్మికులు పైసాపైసా పోగేసి సమకూర్చుకున్న స్థలం
- అప్పనంగా కట్టబెట్టడంలో అధికార పార్టీ ముందడుగు
- గతంలో ఇదే వ్యాపారికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మద్దతు
- ఈ బాగోతంపై ఫిర్యాదు చేయించిన కాంగ్రెస్ నాయకులు
- ఇప్పుడు దగ్గరుండి వ్యాపారికి అండగా పూజల నిర్వహణ

**వరంగల్‌బ్యూరో - నీలగిరివార్త :**
వరంగల్ ఆజంజాహి మిల్ కార్మికులు సభలు సమావేశాల కొరకు కార్మిక భవన స్థలము గత 75 సంవత్సరంలగా కార్మికులు పలు కార్యక్రమాలు సదస్సులు సమావేశాలు నిర్వహించుకుంటున్నారు. గత రెండు దశాబ్దాల క్రితం పాలకుల నిర్లక్ష్యంతో అజయంజాయ మిల్లు మూతపడింది. అప్పటి ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి మిల్లు భూములను అన్యాక్రాంతం చేస్తూ ఆ భూములతో వ్యాపారం మొదలుపెట్టారు. మిల్లు భూములను కూడా పరిధిలోకి చేర్చి అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దానిలో భాగంగా మిల్లు కార్మికులు తమ స్థలాన్ని కోర్టుకు సైతం వెళ్లి అన్యాక్రాంతం కాకుండా కాపాడుకుంటున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి స్థానిక టిఆర్ఎస్ నాయకులు ఆ స్థలం పై కన్నేసి ప్రైవేట్ పరం చేయడానికి శతవిధాల ప్రయత్నించారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గతంలో కార్మికుల స్థలమును అన్యాయం క్రాంతి కాకుండా కార్మికులకు అండగా ఉండి పోరాడిన వారే ఇప్పుడు అదే వ్యాపారికి తొత్తుగా మారి స్థలాన్ని కేటాయిస్తూ దగ్గరుండి మరీ పూజలు నిర్వహించడంతో కార్మికులు విస్మయ ఆందోళనకు గురు చెందుతున్నారు. కార్మికుల గోడు ఎవరికి విన్నపించాలో ఎవరికి చెప్పాలో అర్థం కానీ పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్వయంగా కలుగజేసుకొని కార్మికుల స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరుకుంటున్నారు.

# రుణమాఫీపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు!

- రైతు భరోసా తక్షణం అమలు చేయాలి
- పేదలందరికీ రూ.12వేలు ఇవ్వాలి
- రైతాంగ ఆందోళనలపై నిర్బంధం తగదు
- రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు
- రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ధర్నాలు




**ఖమ్మం బ్యూరో - నీలగిరివార్త:**
రైతు రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తుందని రూ.2 లక్షల లోపు రుణాలున్న రైతుల్లో ఎక్కువ మంది మాఫీ జరగలేదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల మంది రైతులుంటే అందులో 50 శాతం మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని రూ.2 లక్షల లోపు ఉన్న రైతులలో కూడా వివిధ కారణాలతో మాఫీని నిలుపుదల చేశారని ఆయన తెలిపారు. తెలంగాణ రైతు సంఘం పిలుపుమేరకు సోమవారం ఖమ్మం జిల్లా వ్యాపితంగా మండలకేంద్రాల వద్ద ధర్నాలు నిర్వహించారు. ఖమ్మం రూరల్ అర్బన్, రఘునాదం మండల కేంద్రాలవద్ద జరిగిన ఆందోళనలలో పాల్గొన్న హేమంతరావు మాట్లాడుతూ పాస్ పుస్తకాలు లేవని, కుటుంబ సభ్య సంఖ్య సరిపోలేదని రుణమాఫీని నిలుపుదలచేశారని మరణించిన రైతులకు సంబంధించి రుణమాఫీ జరగలేదన్నారు. 4వ దఫా రూ.3 వేల కోట్ల రుణమాఫీ చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంకా రైతుల ఖాతాలలో జమకాలేదన్నారు. రైతు బరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం ఊరిస్తుందని అమలుకు వాయిదాలు పెడుతుందని ఆరోపించారు. సంవత్సర కాలంగా రైతు బరోసా లేదని నవంబర్, డిసెంబర్ అంటూ వాయిదాలు వేసి ఇప్పుడు సంక్రాంతి అంటున్నారని రైతుబరోసాను రైతుల ఖాతాలలో వెంటనే జమచేయాలన్నారు. రైతు బీమా అమలు చేయడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని రైతు సంఘం డిమాండ్ చేస్తుందని హేమంతరావు తెలిపారు. ధాన్యం, పత్తి కొనుగోళ్లలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తున్నదని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని తేమ పేరుతో కొర్రీలు పెడుతున్నారని వారు తెలిపారు. దేశవ్యాపితంగా రైతాంగ ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్నారని ఢిల్లీ సరిహద్దులలో జరుగుతున్న రైతాంగం పోరాటం బాష్పవాయు గోళాలు ప్రయోగించడం, లాఠీచార్జీలు చేయడం నిలిపివేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. నూతన సాగు చట్టాలను దొడ్డిదారిన అమలు చేసే ప్రయత్నాలను విరమించుకోవాలని రైతాంగ ఉ ద్యమాలకు సంబంధించి నమోదైన కేసులన్నింటినీ తక్షణం ఎత్తివేయాలని, అమరణ నిరాహారదీక్ష చేస్తున్న రైతులను తక్షణం ఉపసంహరింపచేయాలని హేమంతరావు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 28 నుండి అమలు చేయనున్న ఆర్థిక చేయూత పథకాన్ని భూమిలేని ప్రతి పేదవానికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణ, గ్రామీణ పేదలందరికీ ఈ పథకాన్ని వర్తింపచేయాలన్నారు. ఖమ్మం రూరల్, అర్బన్, రఘునాథపాలెం మండల రెవిన్యూ అధికార్లకు సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందచేశారు. ఖమ్మం రూరల్ మండల కార్యాలయం ముందు జరిగిన ఆందోళనలో సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానా, రైతు సంఘం నాయకులు మిడికంటి చిన్న వెంకటరెడ్డి, పుచ్చకాయల సుధాకర్, పాసంగుల చంద్రావు, బానోత్ రామ్ కోటి, మిడికంటి పెద్ద వెంకటరెడ్డి, మామిడి సుర్యరెడ్డి, వెన్నం భాస్కర్, శ్రీనాథరెడ్డి, వెంపటి రాము పాల్గొనగా అర్బన్ కార్యాలయం ముందు ధర్నాలో సి.పి.ఐ జిల్లా కార్యవర్గసభ్యులు ఎస్.కె. జానిమియా, మహ్మద్సలాం, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, నాయకులు యానాలి సాంబశివరెడ్డి, నూనెశశిధర్, ఎస్.కె. సైదా, పోటు,పూర్ణచంద్రావు. జ్వాలా నర్సింహారావు, ప్రతానపు రామనాథం తదితరులు పాల్గొన్నారు. రఘునాథపాలెం మండల కార్యాలయం ముందు జరిగిన ఆందోళనలో సి.పి.ఐ మండల కార్యదర్శి శాకమూరిశ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు బాగం ప్రసాద్, బానోత్ చీనా, బానోత్ రవి, సురభిశ్రీను పాల్గొన్నారు.

# పాతబిల్లుల పంచాయితీ!

**మొదటిపేజీ తరువాయి..**
కుదువ పెట్టుకున్నారని తెలిపారు. బిల్లుల కోసం సర్పంచ్‌లు కలుద్దామని హైదరాబాద్‌కు వస్తే అరెస్టు చేస్తున్నారన్నారు. సర్పంచ్‌లు చేసిన పనుల బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**బిల్లుల పెండింగ్ చలువ బీఆర్ఎస్‌దే : నాయిని**
సర్పంచుల బిల్లులు పెండింగ్ పెట్టిందే బీఆర్ఎస్ ప్రభుత్వం అంటూ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ బిల్లులు పెండింగ్ పెడితే ఆ బరువు తాము మోస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అన్ని అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరు రూ.1000 కోట్లు సంపాదించుకున్నారని ఆరోపించారు పార్టీ కార్యాలయాలను కూడా వారు కబ్జాలు పెట్టారని నాయిని రాజేందర్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

**మంత్రి సీతక్క సెటైర్లు**
సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులపై మంత్రి సీతక్క సమాధానమిస్తూ సర్పంచ్‌ల పదవీకాలం ఫిబ్రవరిలో ముగిసిందని ఇప్పుడున్న పెండింగ్ బిల్లులు బీఆర్ఎస్ నుంచి వారసత్వంగా వచ్చినవే అని మంత్రి సీతక్క అన్నారు. హరీష్ రావు ఫైనాన్స్ మంత్రిగా ఆనాడు సంతకం పెడితే బిల్లులు క్లియర్ అయ్యేవని అన్నారు. కేంద్రం 15వ ఆర్థిక సంఘం నిధులు ఇవ్వలేదని తాము పెండింగ్ బిల్లులు చెల్లించం అనడం లేదన్నారు. ఖచ్చితంగా బీఆర్ఎస్ వారసత్వంగా ఇచ్చిన బకాయిలు, పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అంటే బకాయిల రాష్ట్ర సమితిగా మాకు పెండింగ్ బిల్లులు ఇచ్చింది అంటూ మంత్రి సీతక్క వ్యాఖ్యలు చేశారు.

**సీతక్క వ్యాఖ్యలపై నిరసనగా బీఆర్ఎస్ వాకౌట్**
అయితే సర్పంచుల పెండింగ్ బిల్లులపై మంత్రి సమాధానానికి నిరసనగా బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. ఆనాడు తాము పల్లె ప్రగతి కింద రూ.3300 కోట్లు పంచాయితీల కు ఇచ్చామని హరీష్‌రావు తెలిపారు. ప్రతినెల రూ.227 కోట్లు పంచాయితీలకు ఇచ్చామన్నారు. ఆ విధానాన్ని కాంగ్రెస్ కొనసాగించి ఉంటే ఈరోజు ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. మంత్రి సమాధానం సరిగా లేని కారణంగా సభ నుండి వాకౌట్ చేస్తున్నామని హరీష్‌రావు తెలిపారు.

**బీఆర్ఎస్ సభను పక్కదారి పట్టిస్తోందని మంత్రి ఆగ్రహం**
గత ప్రభుత్వం బకాయి పెట్టిన బిల్లుల్ని తాము ఒక్కొక్కటిగా క్లియర్ చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. కానీ బీఆర్ఎస్ సభను పక్కదారి పట్టిస్తోందని మండిపడ్డారు రాజకీయంగా పరపతిని పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గిస్తుందా!

- ప్రత్యేక ప్రణాళికను అనుసరిస్తారా..?
- పార్లమెంట్‌లో ఖమ్మం ఎంపీ ప్రశ్న



**ఖమ్మం, నీలగిరివార్త :**
జీవిత, ఆరోగ్య బీమాల ప్రీమియంలపై వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) భారం తగ్గిస్తారా..? పన్నుల రూపంలో లాభాపేక్ష లేకుండా, వినియోగదారుల పక్షాన ప్రత్యేక ప్రణాళికను ఏమైనా రూపొందిస్తారా? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా.. సోమవారం ఈ మేరకు కోరారు. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. రాష్ట్రాలు, కేంద్రం నుంచి ప్రతినిధులతో కూడిన కౌన్సిల్ సిఫార్సుల ఆధారంగా జీఎస్టీ రేట్లు, మినహాయింపులు నిర్దేశించబడినట్లు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ లో న్యూఢిల్లీలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 54వ సమావేశంలో జీవిత, ఆరోగ్య బీమాపై జీఎస్టీ సమస్యపై సవివరమైన చర్చల తర్వాత.. కౌన్సిల్ సిఫారసు మేరకు సమగ్ర పరిశీలనకు మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బీహార్ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్ జీఓఎం తమ నివేదికను జీఎస్టీ కౌన్సిల్ కు ఇంకా సమర్పించలేదని అన్నారు. పూర్తిస్థాయి నివేదిక వచ్చిన తర్వాత..ఆరోగ్య బీమా పాలసీలకు పన్ను ప్రయోజనాలపై స్పష్టత వస్తుందని ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి వివరించారు.

# నేడు వైఎస్ షర్మిల పుట్టిన రోజు

- ఎర్రగొండపాలెంలో వేడుకలకు భారీ ఏర్పాట్లు
- కాంగ్రెస్ నేతలందరికీ ఆహ్వానం : కన్వీనర్ షేక్ ఖాసింసా

**(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్), బ్యూరో ఇంచార్జీ- నీలగిరివార్త:**



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పుట్టిన రోజు. ఆమె జన్మదిన వేడుకలను ఎర్రగొండ పాలెంలో నిర్వహించేందుకు భారీగా ఏర్పాట్లు చేసినట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ షేక్ ఖాసింసా తెలిపారు. ఇక్కడి పార్టీ కార్యాలయంలో మంగళవారం వేడుకలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో హాజ రు కావాలని విజ్ఞప్తి చేశారు. కేక్ కటింగ్‌తో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని, పార్టీ శ్రేణులు భాగస్వామ్యం కావాలని కోరారు.

# ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

**భూపాలపల్లి, నీలగిరివార్త :**
రెండు రోజుల పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ -2 పరీక్షల ను జిల్లాలో 17 పరీక్ష కేంద్రాల లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయి అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే తెలిపారు. రెండవ రోజు గ్రూప్ -2 పరీక్షల సందర్భంగా జిల్లా ఎస్పీ సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తద్వార రెండవ రోజు కూడా పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి అని అన్నారు.

## పాస్‌పోర్ట్స్ పోయినవి

ఇందుమూలంగా యావత్ ప్రజానీకానికి తెలిజేయునది ఏమనగా నా యొక్క మరియు మా కుటుంబ సభ్యులకు సంబందించిన పాస్ పోర్ట్స్ గల బ్యాగ్, బైక్ లో పెట్టి హయత్నగర్ నుండి కుంట్లూర్ కు వెళ్తున్న క్రమంలో పడిపోయింది , అట్టి బ్యాగ్ లో పాస్ పోర్ట్స్ మరియు ఇతర పత్రాలు ఉన్నవి కావున ఇట్టి బ్యాగ్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రెస్సకు సమాచారం ఇవ్వగలరని మనవి.

**చిరునామా:**
**సురకంటి రాజశేఖర్ రెడ్డి**
ప్లాట్ నెంబర్ 25, దత్తాత్రేయనగర్,
నియర్ మథర్ డైరీ, హాయత్‌నగర్
రంగారెడ్డి, తెలంగాణ. 501505 ఇండియా.
**ఫోన్ నెంబర్ : 9347223434.**

**పాస్‌పోర్ట్ వివరాలు :**
1) సుర్కంటి.రాజశేకర్ రెడ్డి, s/o S.నారాయణ రెడ్డి. పాస్‌పోర్ట్ నెం, **V 6394741.**
2) సుర్కంటి.శిరీషా రెడ్డి, w/o S.రాజశేఖర్ రెడ్డి నెం: **N 1776789.**
3) సుర్కంటి అరుణ, w/o S.నారాయణ రెడ్డి. నం : **V6394743.**
4) సుర్కంటి.ఐశ్వర్యరెడ్డి, d/o S.రాజశేకర్ రెడ్డి. నం : **U 7565994.**
5) సుర్కంటి.మనీషా రెడ్డి, d/o S.రాజశేకర్ రెడ్డి నెం : **V 6394385.**
6) సుర్కంటి.శివా రెడ్డి, s/o S.రాజశేఖర్ రెడ్డి నం : **S1974946**

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

మంగళవారం 17-12-2024






## కూటమి ప్రభుత్వం వచ్చాక 16ఆర్టీసీ బస్సులను తీసుకొచ్చాం

**నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**





ఎమ్మిగనూరు నీలగిరి వార్త (16 డిసెంబర్)

ఎమ్మిగనూరు పట్టణంలో ఆర్టీసీ డిపోకు ఒక బస్సు కాదు.. ఒక టైరు కూడా తీసుకొచ్చిన పాపాన పోలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రయాణికులకు ఇబ్బందికరంగా లేకుండా 6 నెలలలో నాలుగు సార్లు 16 కొత్తఆర్టీసీ బస్సులను తీసుకొచ్చామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోలో 4 కొత్త బస్సులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా కూటమి ప్రభుత్వం త్వరలోనే ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ అమర్నాథ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెంచు గిరిజన సమస్యలపై డీఎఫ్ఓకు వినతిపత్రం



పెద్దదోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 16.

ప్రకాశం జిల్లా,దోర్నాల మండలం,చెంచు గిరిజనులసమస్యలను గురించి కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు ఆశీర్వాదం,ఉడుముల. వెంకటేశ్వర్లు, మార్కాపురం డిఎఫ్ఓ ను కలిసి చెంచు గిరిజన మహిళలు,పూల మాలలతోఘనంగా సత్కరించారు. చెంచు గిరిజనుల సమస్యలపై వినత పత్రాన్ని అందజేశారు.దోర్నాల మండలం, పెద్దారుట్ల చెంచు గిరిజన నివాసితులకు ఐదు ఎకరాల భూమి, ఇంటి స్థలము ను మంజూరు చేయాలని, ఉపాధి కల్పించాలని, చదువుకున్న యువకులకు ఉద్యోగాలు ఇప్పించాలని విన్నవించుకున్నారు. స్పందించిన డిఎఫ్ మాట్లాడుతూ చెంచు గిరిజన సమస్యలను పరిష్కరించేందుకు కుషి చేస్తానన్నారు. చెంచు గిరిజన మహిళలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చదువుకున్న యువకులు ఎంతమంది ఉన్నారు,. తక్షణమే మీరు చెప్పిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని ఆశీర్వాదం ఒక ప్రకటనలోసోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘంనాయకులు గంగయ్య,కన్నబాబు, భ్రమరాంబ, లక్ష్మీదేవి, గిరిజన యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ,జి. సిహెచ్. ధర్మానాయక్,( రిటైర్డ్ ప్రిన్సిపాల్ )





పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 16.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, పెద్ద దోర్నాలమండల వైఎస్ఆర్సిపి నాయకులు, మాజీ ఎంపీపీ జోగి.వెంకటనారాయణ కుమార్తె వివాహ రిఫ్లెక్షన్ కి హాజరైన నూతన వధూవరులను మాజీ ఎంపీపీ గొనావత్.చిన్న ధర్మానాయక్( ఎస్ వి కె పి కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ ),రిటైల్డ్ ఎంప్లాయిస్ అధ్యక్షుడు జి. గాలయ్య నాయక్, వైయస్ఆర్సీపీ మండల అధ్యక్షులు గంట వెంకటరమణారెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్.కె మజీద్, ఎస్.కె కరీం, కోటిలింగం, వై. మల్లారెడ్డి,అల్లు. రాంభూపాల్ రెడ్డి, బాలరాజు, సాదం పిచ్చయ్య, జి. లాల్ నాయక్,డి. కృష్ణారెడ్డి, ముస్లిం మైనార్టీ టిడిపి నాయకులు ఎస్ కే. మాబు, తుమ్మలు, కంచర్ల. చెన్నయ్య గౌడ్, తదితరులు పాల్గొని ఆశీర్వదించారు. రిసెప్షన్ కు హాజరైన నాయకులకు, బంధుమిత్రులకు, కార్యకర్తలకు అందరికీ వి%శీ%దు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జోగి వెంకటనారాయణ, కాణిపాకం దేవాలయం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ వెంకట సుబ్బులు, జోగి వీరయ్య, జోగి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ఖిల్లాకు మహర్దశ

**దేవరకొండ ఖిల్లా దుర్గాన్ని పర్యట కేంద్రంగా అభివృద్ధి చేయాలి**

**శాసనసభలో సభకు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్**

**నాగార్జునసాగర్ శ్రీశైలం దారిలో గల 13వ శతాబ్దం ఖిల్లా దుర్గాన్ని అభివృద్ధి పరచాలి**

**ప్రాచీన చరిత్ర కలిగిన దేవరకొండ గిరిదుర్గం**

**అందమైన కట్టడాలు ఆకృతులు వయలు గొలిపే**

**ప్రకృతి పరవళ్ళు కోనేరులు సెలయేరులు**







దేవరకొండ నీలగిరి వార్త

అందమైన ఆకృతులకు నిర్మాణాలకు కట్టడాలకు శిల్పకళాకు సెలయేరులు కోనేరులు జలపాతాలు ప్రకృతి అందాలు పక్షుల కిలకిలలు అందమైన దేవత మూర్తులు లోటస్ పువ్వులు ప్రకృతి భరితమైన చారిత్రాత్మక రాచరిక వైభవ స్ఫూర్తి కి చిహ్నంగా నిలిచిన దేవరకొండ ఖిల్లా దుర్గం. 13వ శతాబ్దంలో రేచర్ల పద్మనాయక ప్రారంభించగా యాచమ నాయుడు పూర్తి చేసినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఏర్పడినటువంటి ఎత్తైన గిరిదుర్గం దేవరకొండ ను పరిటక ప్రాంతంగా అభివృద్ధి పరచాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ సోమవారం శాసనసభలో ప్రస్తావిస్తూ ఈ ప్రాంతంలోని ప్రాముఖ్యమైనటువంటి దేవాలయాలను అభివృద్ధి పరచినట్లయితే దేవరకొండ ఖిల్లా దుర్గాన్ని సందర్శించి పలు ప్రాచీన దేవాలయాలను సందర్శించడానికి అవకాశం ఉంటుందని సభలో ఆయన తెలిపారు. చారిత్రాత్మకమైనటువంటి కట్టడాలను గత వైభవ స్ఫూర్తిని రాబోవు తరానికి తెలియజేయడం కోసం పర్యటక ప్రాంతంగా ఖిలా దుర్గాన్ని తీర్చిదిద్దాలని తెలిపారు నాగార్జునసాగర్కు కేవలం మల్లెపల్లి నుండి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న జిల్లా దుర్గంతోపాటు మునిస్వామి దేవాలయం గాజుబేగా తోపాటు వైజాగ్ కాలనీ సెలయేరుల అందాలు దీప ఖండాలను సందర్శించేటువంటి అవకాశం ఉంటుందని తెలిపారు ఇటు పుట్టంగండి అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముదిగొండ వీరభద్ర స్వామి దేవాలయం విరసి దేవరకొండ ప్రాంతంలో అత్యధికంగా సాగునీటి ప్రాజెక్టుల తో పాటు ముఖ్యమైన దేవాలయాలు సందర్శనాత్మక ప్రదేశాలు ఉన్నాయని తెలిపారు. దేవరకొండ పట్టణంలోనే అత్యంత ఎత్తైన ప్రాంతంలో శ్రీ గరుడాద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయం రూపాంతరం చెందుతుందని తెలిపారు. ప్రభుత్వం పర్యటక కేంద్రాలకు తగిన ప్రార్థన చేయిస్తుందని తద్వారా దేవరకొండ జిల్లా సైతం అభివృద్ధి పథంలో మంజూరు చేయాలని ఆయన తెలిపారు.

## క్రీస్తు జననం దేవుని మానవుని చెంతకు తెచ్చింది

**క్రీస్తు నా కొరకు జన్మించాడనే నమ్మకం మనకు రక్షణ తెచ్చింది.- ఉజ్జీవ ప్రసంగికుడు తెనాలి. రవీంద్రబాబు.**



పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 16.

క్రీస్తు జననం దేవుని మానవుని చెంతకు చెందింది. నా కొరకే క్రీస్తు జన్మించాడని నమ్మకం రక్షణ కల్పించిందని గుంటూరు ఉజ్జువ ప్రసింగికుడు తెనాలి. రవీంద్రబాబు ఉద్ఘటించారు. పెద్ద దోర్నాల క్రిస్టియన్స్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం జ డి..లక్ష్మయ్య మైదానంలో నీ గ్రౌండ్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు దేవునికి మహిమ కరముగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద దోర్నాల మండల పాస్టర్ల సంఘం అధ్యక్షుడు బొప్పూరి. ప్రభుదాసు అధ్యక్షత వహించారు. ఉజ్జీవ ప్రసంగికుడు దైవజనులు తెనాలి. రవీంద్ర బాబు మాట్లాడుతూ క్రిస్మస్ అంటే క్రీస్తును ఆరాధించడమే కాక దేవుడు మానవుడైన వేల అని, ఆయన ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను,ఆరాధించాలన్నారు. క్రిస్మస్ ప్రపంచంలోనే అతి పెద్ద పండుగని, ఆనందమే కాదు మహానందము అని, సంతోషం మే కాదు, మహా సంతోషమని వివరించారు. దేవుని నిత్యత్వము నుండి కాలములోనికి అడుగుడి గీ న మంచి రోజు. దేవుని సంకల్పాలు నెరవేరిన రోజు. రక్షణ ప్రణాళిక రూపు రేఖలు దిద్దుకుంటున్న రోజని సవి వర%శీ%గా వివరించారు. క్రీస్తు జన్మించాడని నమ్మడం చరిత్ర క్రీస్తు నా కొరకు జన్మించాల ని నమ్మడం రక్షణ అని వివరించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. చిన్నారులు నృత్య ప్రదర్శనలు సూప రూల ను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో దైవజనులు, యేసయ్య, సుధీర్ బాబు, దర్శనం యోబు, గౌతమ్ ఎల్లయ్య, తంగిరాల. సురేష్, పూర్ణ కంటి.చంద్ర, జి. బాబురావు, ఎం.యోహాన్, ( వెంకటేశ్వర్లు). పూర్ణ కంటి. వెంకటయ్య, ఉప్పలపాటి. వినోద్, యేసు రత్నం, పెద్ద కాశయ్య, పిచ్చయ్య, మహిళలు పురుషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 1000 లీటర్ల నాటు సారా, బట్టీలు ధ్వంసం.(బెల్లం ఊట )



పెద్ద దోర్నాల నీలగిరి వార్తడిసెంబర్ 16.

పెద్ద దోర్నాల మండలం వై. చల్లోపల్లి గ్రామం,మోడల్ స్కూల్ కువెనుక వైపున గల ఫారెస్ట్ లో వెయ్యి లీటర్ల నాటు సారా బట్టలను స్పెషల్ బ్రాంచ్ ఏ.ఎస్.ఐ.గోపాలకృష్ణ తన సిబ్బందితో సమాచారం మేరకు వెళ్లి నాటు సారా బెల్లం ఊటను బట్టీలను సోమవారం ధ్వంసం చేశారు. ఈ బట్టీలు ఎవరివి అనేది ఎంక్వయిరీ చేస్తామని స్పెషల్ బ్రాంచ్ ఏ. ఎస్. ఐ.గోపాలకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలోస్పెషల్ బ్రాంచ్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ నిర్వహణ సక్రమంగా ఉండాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం







**ఒక పైలెట్ ప్రాజెక్టుగా సిబ్బందిని ఏర్పాటు చేయడం**

**అభినందనీయం మండలకాంగ్రెస్ పార్టీనాయకులు మండవ చంద్రయ్య**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 16

మునగాల: మునగాలమండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మండవ చంద్రయ్య మాట్లాడుతూ,గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో లిఫ్టుల నిర్వహణ గాలికి వదిలేసినారు చివరికి మోటార్ల సామాను పాత ఇనుముకోట్లలో అమ్ముకున్నారు లిఫ్టులకు సరఫరా అయ్యే కరెంటును కూడా అమ్ముకున్న పరిస్థితిఉన్నది,కాంగ్రెస్ ప్రభుత్వం భారీ నీటిపారుదల శాఖమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారు లిఫ్టుల నిర్వహణ సమగ్రంగా సమర్థవంతంగా నిర్వహించాలని, అనేక మార్లు సమీక్షలు నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా రైతులపైఆర్థికభారం మోపకుండాప్రభుత్వమే,సిబ్బందిని పెట్టి ఒక పంపుఆపరేటర్ ఎలక్ట్రీషియన్,వాచ్మెన్,లస్కర్, ని ఏర్పాటుచేసి వీరికి ప్రభుత్వమే జీతాలు కల్పించిఇవ్వాలని, తీసుకున్న ప్రభుత్వ నిర్ణయం ఇందుకు రైతులను నిండా ముంచిన టిఆర్ఎస్ పార్టీ వారు సుమారుగా 20 సంవత్సరాల క్రితం లిఫ్టుల నిర్వహణ కొరకు లిఫ్టుల పారుదల క్రింద ఉన్న రైతులు ఎన్నికద్వారా చైర్మన్గా ఎన్నుకున్న పరిస్థితి ఉండే, ఇప్పుడు ఎన్నికలుజరిగిందే లేదు, చైర్మన్లు అనే వ్యవస్థ లేదు కొంతమంది మేము చైర్మన్ అని పత్రికా ప్రకటనచేయడం విడ్డూరంగాఉంది,ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారు తీసుకున్న నిర్ణయం ప్రభుత్వమే సిబ్బందిని నియమించడం లిఫ్టుల నిర్వహణ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుగుతది కాబట్టి ప్రభుత్వపరంగా సిబ్బందిని ఏర్పాటుచేయడంహర్షించదగిన విషయం,ఈనిర్ణయం పట్ల గౌరవ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారికి కోదాడ స్థానికశాసనసభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతిరెడ్డి గారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,మండల కాంగ్రెస్ పార్టీనాయకులు మండవ చంద్రయ్య,జిల్లాపరిషత్ హైస్కూల్ కలకోవ మాజీవిద్యాకమిటీ చైర్మన్ పనస పెద్ద శ్రీను, సిద్దుల నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు : దేవలూటి శంకర్



పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 16.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తల్లిదండ్రులు చనిపోయిన చిన్నారులకు పింఛన్లు ఇవ్వాలని నిర్ణయించడం హర్షించదగ్గ విషయమని రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ %డ% తెలంగాణ రాష్ట్రాల అధ్య క్షులు దేవలూటి. శంకర్ ఒక ప్రకటనలో సోమవారం తెలి పారు. ప్రభుత్వం ఇచ్చే పింఛన్లను వారిపై చదువులకు ఉపయోగపడతాయని ఆయన చెప్పారు. భవిష్యత్తులో విద్యార్థులు మంచిగా రాణించడానికి తోడ్పాటునంది స్తాయని శంకర్ చెప్పారు. కుల మతాల క తీ త ముగా ఇస్తున్న ఈ పింఛన్లు వారి ఉన్నతికి సహకరిస్తాయని దేవలూటి. శంకర్ తెలిపారు.

# శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం



**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ 16:**
ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో సోమవారం రోజున సూర్యుడు ధనుస్సు రాశిలో ప్రవేశించిన సందర్భంలో దను సక్రమణం అని శాస్త్రాల యందు ఈ మాసంలో ప్రవేశిస్తాడని నేటితో ఒక మాసం రోజులలో సంక్రాంతి పండుగ జాతర వీరభద్రుడి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అలాగే ధనుర్మాస ఆరంభ ఉత్సవాలను తెలంగాణ ప్రాంతీయ వాడుక భాషలో సంక్రాంతి నిలబెట్టడం తరతరాల నుండి వచ్చే ఆచారం అని అర్చకులు తెలిపారు ముందుగా ఆలయ అర్చకులు గణపతి పూజ ఘటం పూజ నిర్వహించి స్వామి వారి యొక్క బ్రహ్మోత్సవాల కళ్యాణ పత్రిక మహోత్సవ ఆహ్వాన పత్రికను ప్రదక్ష పూర్వకంగా ఆలయంలో స్వామివారికి అందజేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో క్రీడలను మరింత ముందుకు తీసుకొని వెళ్తాం

## సిఎం ట్రోఫీని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చరమందరాజు తో కలిసి బేస్బాల్ జిల్లా స్థాయి సెలక్షన్స్ ని ఎన్ ఎస్ పి క్యాంప్ లో ప్రారంభించిన వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి.





**నీలగిరి వార్తహుజూర్ నగర్**
క్రీడలు మానసిక ఉత్సాహాన్ని శారీరక దృడత్వాన్ని పెంపొందిస్తాయని హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చరమంద రాజు అన్నారు.ఈ సందర్భంగా సోమవారం వారు క్రీడాకారుల పరిచయ కార్యక్రమం అనంతరం మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహాయ సహకారాలతో అత్యాధునిక హంగులతో ఇండోర్ స్టేడియం త్వరలోనే శంకుస్థాపన చేయనున్నట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి తెలిపారు. సెలెక్ట్ అయిన విద్యార్థిని,విద్యార్థులు బేస్ బాల్ లో జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని,క్రీడల్లో క్రీడాకారులకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులచే సెలక్షన్ చేయడం జరిగింది.ఈ సెలక్షన్ లలో 30 మంది బాలికలు,40 మంది బాలురు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డివైయస్ ఓ రామచంద్రం,ఎస్జీఎఫ్ జిల్లా సెక్రటరీ ఆజాం బాబా,హుజూర్ నగర్ మండల విద్యాశాఖ అధికారి సైదానాయక్, గరిడేపల్లి మండల విద్యాశాఖ అధికారి చత్రు నాయక్,స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నోడలించార్జ్ శ్రీనివాస్ రెడ్డి,వ్యాయామ ఉపాధ్యాయులు విశ్వగ్న,జనార్ధన్ రెడ్డి,కె.సునీల్ కుమార్, హుస్సేన్,అంబేద్కర్, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# గోపూజతో ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు.



**నీలగిరి వార్త హుజూర్ నగర్**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ వేణుగోపాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు సోమవారం గోపూజా కార్యక్రమంతో సోమవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.

ముందుగా గోమాతకు పూజలు జరిపి ముమ్మారు దేవాలయ ప్రదక్షిణ కావించారు.విశ్వక్సేనారాధన,వాసుదేవ పుణ్యాహవాచనం,కంకణ ధారణ,అఖండ దీప ప్రజ్వలన మొదలైన వైదిక క్రతువులను అర్చకులు శ్రద్ధ భక్తులతో నిర్వహించారు. సకల దేవతలకు నిలయమైన గోపూజతో ఉత్సవాలు ప్రారంభించడం సంప్రదాయంగా వస్తుంది.గోదా అమ్మవారిని,శ్రీ వేణుగోపాలస్వామి వారిని పట్టు వస్త్రాలతో,పూలు,తులసి మాలతో అందంగా అలంకరించారు.ధనుర్మాస పరవడి పుణ్యకాల సందర్భంగా దేవాలయాన్ని రంగు రంగుల,విద్యుత్ దీపాలతో,మామిడి తోరణాలతో అలంకరింపజేశారు.అనంతరం గోదాదేవి రచించిన తిరుప్పావైని మహిళలు శ్రావ్యంగా గానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు మురళీకృష్ణమాచార్యులు, స్థానాచార్యులు రామకృష్ణమాచార్యులు, జగన్నాథచార్యులు, మోహనా చార్యులు, కోట సూర్యప్రకాష్ రావు,గుండా రమేష్, నందయ్య,పొనుగుబాటి అశోక్,రామిశెట్టి రాము,కంచర్ల అరవింద్ రెడ్డి,వంకాయల పద్మ,వెన్న పద్మ,భారతమ్మ,విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బుల్లెట్ ప్రూఫ్ గాఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ ఆకస్మిక తనిఖీలు

## అభివృద్ధి పై అవినీతి చీడపురుగుల వాళ్ళద్దు
## ఇందిరా మహిళాశక్తి పథకం క్రింద క్యాంటిన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే
## నియోజకవర్గాన్ని విద్యా,వైద్య రంగంలో ముందుంచుతా
## పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గాన్ని భ్రష్టుపట్టించారు
## మెదక్ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ రావు





**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 16:**
పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా పూర్తిగా భ్రష్టు పట్టించారని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు ఆరోపించారు. సోమవారం మెదక్ పట్టణంలోని పిల్లికొట్టాల్ లోని మెడికల్ కళశాలను ఆకస్మికం గా తనిఖీ నిర్వహించారు. అనంతరం విద్యార్థినులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులతో తరగతుల ప్రారంభం కావాలనే లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి పథకం క్రింద క్యాంటిన్ ను ప్రారంభిం చారు.ఆయన వెంట జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ శివదయాల్,కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ లు ఉన్నారు.ఈ సందర్భంగా నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో మెడికల్ కళాశాలకు కేవలం కొబ్బరి కాయలతో సరిపెట్టారని ఆయన ఎద్దేవా చేశారు.అంతే కాకుండా నియోజక వర్గాన్నికి ఏ మాత్రం కూడా ఒరగబెట్టింది ఏమి లేదని ఆయన పేర్కొన్నారు.విద్యా,వైద్య రంగంలో మెదక్ ను ముందుం చుతానన్నారు.మెదక్ నియోజకవర్గాన్ని దశల వారీగా అభివృద్ధి పర్చడమే కాకుండా విద్యా,వైద్య రంగంలో మెదక్ ను ముందు స్థానంలో ఉంచుతానని నియోజకవర్గ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ అన్నారు.సోమవారం మెడికల్ కళాశాల్లో ఆకస్మిక తనిఖీలో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద క్యాంటిన్ ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, కౌన్సిలర్ లు దాయర లింగం,దొంతి లక్ష్మి ముత్యం గౌడ్,ఆవారి శేఖర్,లక్ష్మినారా యణ గౌడ్, రాగి అశక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, గాడి రమేశ్,ఉమర్, శంకర్,రమేశ్ గౌడ్, లింగోజి, దేవుల,సాదిక్,ఎస్.డి.క్రిష్ణ, బాని,మాయ శ్రీను,సూఫి లతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# ఏడాది పూర్తైనా ఇచ్చిన హామీల అమలు కాలే

## టీచర్లకు ఇచ్చిన హామీలు విస్మరించిన సర్కార్
## హామీలు అమలు చేయకుంటే పెద్దఎత్తున ఉద్యమిస్తాం
## టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యాదగిరి
## హామీలు అమలుచేయాలనీ అడిషనల్ కలెక్టర్ కు వినతి



**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 16:**
రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయినా విద్యారం గానికి,ఉపాధ్యాయు లకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫల మైందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ( టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగోటి యాదగిరి, వెంకట్రామి రెడ్డిలు విమర్శించారు. టీచర్లకు ఇచ్చిన హామీలు అమలుచేయాలనీ డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈసందర్బంగా వారు మాట్లాడు తూ టీచర్లకు ఇచ్చిన హామీలు నేటికీ నెరవేర్చక పోవడం దారుణమ న్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఉపాధ్యాయులకు హామీ ఇచ్చిన ప్రకారం రెండు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న అన్ని రకాల బిల్లులను సత్వరమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఇకనుంచి ఎప్పటి బిల్లులు అప్పుడే చెల్లించాలన్నారు.ఉద్యోగ విరమణ పొందిన వారికి ఇవ్వాల్సిన చెల్లింపులు వెంటనే అందజేయాలని వారు డిమాండ్ చేశారు.జి.ఓ.317 వల్ల స్థానికత కోల్పో యిన అందరిని బేషరతుగా సొంత జిల్లాలకు పంపాలన్నారు. పెండింగులో ఉన్న డి.ఏ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పిఆర్సి అమలు చేస్తామని మోసం చేసింద న్నారు.సీపీఎస్ ను రద్దు చేస్తామన్న వాగ్దానాన్ని ఇప్పటికైనా నిలుపుకోవాలని డిమాండ్ చేశారు.విద్యారంగా నికి బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయించి పాఠశాల ల బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్య క్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సంగయ్య,ఉపాధ్య క్షులు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు చేశారు.. అప్పుల పాలయ్యారు

## తక్షణం సర్పంచుల కు పెండింగ్ బిల్లుల చెల్లించాలి
## అసెంబ్లీలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
మూడేళ్లుగా సర్పంచులకు, ఎంపిటిసిలకు వారు చేసిన పనులకు బిల్లులు రాక అప్పుల పాలై ఆస్తులు అమ్ముకునే పరిస్థితి తీసుకొస్తున్నారని సోమవారం అసెంబ్లీలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చారు . కామారెడ్డి నియోజకవర్గం లో 1100 కోట్ల రూపాయలు నిధులు బకాయిలు ఉన్నాయని, వాటిని తక్షణం చెల్లించాలంటూ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. మన ఊరు మనబడి, వైకుంఠధామాలు, మురికి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టిన సర్పంచ్లకు ఇప్పటివరకు బిల్లులు రాక, తెచ్చిన అప్పులు రెట్టింపు అవుతున్నాయని రమణారెడ్డి సభ దృష్టికి తెచ్చారు. కేంద్ర ప్రభుత్వమైన, రాష్ట్ర ప్రభుత్వ మైన సర్పంచులకు ఇవ్వవలసిన పెండింగ్ బిల్లులను తక్షం చెల్లించాలంటూ సంబంధిత శాఖ మంత్రి కి ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. పనులు చేసి అప్పుల పాలైన సర్పంచులను, ఎంపీటీసీలను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఎంతైనా ఉందని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. బడా బడా కండక్టర్లకు 1200 కోట్ల రూపాయలు బిల్లులు చెల్లించిన ప్రభుత్వం, సర్పంచులకు, ఎంపీటీసీ సభ్యులు చేసిన పనులకు పెండింగ్లో ఉన్న బిల్లులు ఎందుకు చెల్లించడం లేదంటూ కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి అసెంబ్లీలో చర్చించారు.

# ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ ఇండ్లు



## టి పి సి సి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి. అజీజ్ పాషా

**నీలగిరి వార్త హుజూర్ నగర్**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని 19వ,వార్డులో ఇందిరమ్మ ఇళ్ల యాప్ ద్వారా సర్వే చేస్తున్న అధికారులు లబ్ధిదారులతో కలిసి సర్వే తీరును టి పి సి సి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా సోమవారం పరిశీలించారు.

హుజూర్ నగర్ పట్టణంలోని 19వ, వార్డులో ప్రజా పాలన ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన వారికి అందించేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని అజీజ్ పాషా అన్నారు.ఈ సందర్భంగా ఎండి.అజీజ్ పాషా,మున్సిపల్ అధికారి ఎన్విరాన్మెంట్ నాగేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అజీజ్ పాషా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రతి పేదవాడి సొంత ఇంటి కల నెరవేరాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయటం జరుగుతుందని,ఇండ్లు ఎలా నిర్మించుకోవాలో లబ్ధిదారులు ఇష్టానుసారం నిర్మాణం చేసుకోవచ్చునని ఎలాంటి కండిషన్లు లేవని, టాయిలెట్స్ మాత్రం నిర్మాణం చేసుకోవాలని అన్నారు. అర్హత ఉన్న లబ్ధిదారులను ఈ సర్వే ద్వార ప్రభుత్వం ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని అజీజ్ పాషా అన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు, జింజిరాల సైదులు,ఎస్.కె మోహిన్, ఉద్దగిరి నరసమ్మ,ఎస్ కె కరీమా ,కళమ్మ,ఉమ, ఆనంద్, వాలీ,సైదా,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని మృతి

## సంతాపం తెలిపిన తోటి విద్యార్థులు

**భీమదేరుపల్లి మండలం నీలగిరి వార్త న్యూస్ డిసెంబర్ 16 =**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో 1986. 87 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన కొడపర్తి వీరయ్య ఇటీవల మృతిచెందగా సహ విద్యార్థులు మల్లారంలోని అతని ఇంటికి వెళ్లి ఆయన భార్య పద్మను పరామర్శించారు ఆమెకు 5000 రూపాయలు ఇచ్చి ఓదాచారు.ఈ కార్యక్రమంలో అరకాల విక్రమ్ కుమార్, మద్ది సంపత్,మిఠాయి రాంబాబు,వంగపల్లి శ్రీనివాస్,గంజి రాజమౌళి, సర్వేయర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా కుమారుని రిసెప్షన్



**నీలగిరి వార్త హైదరాబాద్:-**
ఈరోజు తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రథమ కుమారుని రిసెప్షన్ నగరంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిరథ మహారథులు రెండు రాష్ట్రాల నుంచి అగ్ర నేతలు హాజరు కావడం జరిగింది.

# తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సమస్యలు పరిష్కరించాలి

## నేడుచలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని ఎంపిడీవో కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 16**
మునగాల :- తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో డిసెంబర్ 17న ( రేపు ) జరుగుతున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ కు, సీఐటీయూ జిల్లాకమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండలకార్యదర్శి ఎల్ నాగార్జున వినతిపత్రం ఇవ్వడం జరిగినది. సోమవారం ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లాకమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ, తెలంగాణ గ్రామ పంచాయతి సిబ్బంది అందరిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని . జీవో నెంబర్ 51 ని సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాలను రద్దు చేయాలని కేటగిరీల వారిగా వేతనాలను పెంచాలని కరోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, బకాయి వేతనాల చెల్లింపులో జరుగుతున్న జాప్యం పై చర్యలు తీసుకోవాలని . ప్రభుత్వం స్పందించి తక్షణమే గ్రామపంచాయతీ కార్మిక ఉద్యోగ సంఘాల జేఏసీతో చర్చలు జరపాలని లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన,పోరాటాలతో పాటు నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని తెలియజేసినారు.డిసెంబర్ 17న జరుగుతున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చినారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మార్పీఎస్ మునగాల మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్యమాదిగ



**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 16**
మునగాల:మండల పరిధిలోనిబారాఖాత్ గూడెం,గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ నందు యంపంగి కాటయ్య,నీలమ్మ, దంపతులకుమారుడు శ్రీకాంత్, మాధవి,ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన,మునగాలమండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, ఈకార్యక్రమానికిమండల సహాయకార్యదర్శి లంజపల్లి వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు గుడిపాటి పెద్ద కనకయ్యమాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ గ్రామశాఖఅధ్యక్షులు జిల్లేపల్లి మారయ్యమాదిగ,దాసరి మధుబాబు మాదిగ,కొలికపంగు నాగేశ్వరరావుమాదిగ,పల్లేటి ప్రసాద్ మాదిగ,కొండమీది హరి, తదితరులుపాల్గొని,నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

## కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

### కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



శేరిలింగంపల్లి, కూకట్ పల్లి ప్రతినిది.

ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పార్టీ సీనియర్ కార్యకర్త బాబ్జి కుమార్ కు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ వ్యక్తిగతంగా రూ 50 వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు బాబ్జి ఆరోగ్యం పరిస్థితి పై ఆసుపత్రి వర్గాలను రమేష్ ఆరా తీశారు. బాబ్జి త్వరగా కోరుకునేలా తగు వైద్య అందించాలని సూచించారు. దీంతోపాటు ఆడుకుంటూ నాలాలో పడి ఆదివారం మృతి చెందిన ఫతేనగర్ డివిజన్ కు చెందిన బాలుడు ముజ్మిల్ తల్లిదండ్రులకు వ్యక్తిగతంగా రమేష్ రూ .10వేల సహాయాన్ని అందించడంతోపాటు జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి రూ.5 లక్షల ప్రభుత్వ సహాయం అందేలా రమేష్ చర్యలు తీసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి కార్యకర్తకు పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని దీంతోపాటు తాను సైతం వ్యక్తిగతంగా వారికి నిరంతరం అందుబాటులో ఉండటంతో పాటు వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, సూరజ్ తివారి, రమేష్, యూసఫ్, శివ చౌదరి, అయాజ్, కిట్టు, రమణ, రజిత, జోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకి శుభాకాంక్షలు తెలియజేసిన భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

బీసీల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు ఆర్ కృష్ణయ్య.బీసీల హక్కులకై నిరంతరం పోరాటం చేసిన గొప్ప బిసినాయకుడు 50 సంవత్సరాలుగా విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని ప్రభుత్వం నుండి పోరాడి ఫీజు రీయింబర్స్మెంట్ వచ్చే విధంగా చేసిన గొప్ప వ్యక్తి ఎంతోమంది బీసీ నాయకులని ఉద్యమాలవైపు నడిపించును ఉద్యమ నాయకుడు ఆర్ కృష్ణ అన్న. కేంద్ర ప్రభుత్వము ఆర్ కృష్ణ అన్నకు బిసి మంత్రిత్వ శాఖ కేటాయించాలని బీసీ మంత్రి పదవి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి బీసీ సంఘాల తరఫున డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బీఎస్పీ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఒంగోరు శ్రీనివాస్ యాదవ్, శివకుమార్ యాదవ్, యాదవ్ సంఘం నాయకులు రాములు రజక సంఘం నాయకులు రాజేష్ , గౌడ సంఘం నాయకులు కృష్ణ గౌడ్, ముదిరాజ్ సంఘం నాయకులు మల్లేష్ ముదిరాజ్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు అశోక్, మేదరి సంఘం నాయకులు రవీందర్, కురుమ సంఘం నాయకులు అశోక్, మరిన్ని వెనుకబడిన కుల సంఘాల నాయకులు అధ్యక్షులు కార్యదర్శులు ఆర్ కృష్ణ అన్నకు కేంద్ర మంత్రి పదవి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## అంజయ్యనగర్ లేఅవుట్ లో ఉన్న ఎకరన్నర పార్కు స్థలాన్ని కాపాడండి - జనం కోసం




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి.

అంజయ్యనగర్ పార్కు స్థలాన్ని కాపాడాలని 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి కోరారు. సోమవారం ప్రజావాణిలో జోనల్ కమీషనర్, డిప్యూటీ కమీషనర్, సీపీ, ఏసీపీ లను కలిసి అతి విలువైన ఈ పార్కును కాపాడాలని, పార్కుగా తెలియజేసే ఆధారాలను అధికారులకు క్షుణ్ణంగా వివరించారు. స.నెం.134 లో లేఅవుట్ తో పాటు, హైకోర్టులో ఎమ్మార్వో 2013 అఫిడవిట్ లోని వివరాలను, జీహెచ్ఎంసీ పార్కును అభివృద్ధి చేసిన ఆధారాలను అధికారులకు వివరించడంతో జోనల్ కమీషనర్ సీపీ ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిప్యూటీ కమీషనర్ పార్కులో ఇచ్చిన ఇంటి నెంబర్లను రద్దు చేయాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్, డిప్యూటీ కమీషనర్ ఇద్దరూ సీపీ, ఏసీపీ లను పార్కును కాపాడే విషయంలో పూర్తి చర్యలు తీసికొని కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి ఓ ప్రకటనలో మీడియాకు తెలియజేశారు.

## ఘనంగా ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు

### భక్తిపారవశ్యంలో భక్తజనం

### వేకువజామున వేంకటేశ్వర స్వామికి వేయి నామాల అర్చన



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం నుండి ధనుర్మాస వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి . వేకువజాము నుండే భక్తజనులు మంగళ హారతులతో స్వామివారి దేవాలయమునకు చేరుకొని స్వామివారికి మంగళ నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు ధనుర్మాస వైభవాన్ని భక్తులకు తెలిపారు. ఈ మార్గశిర మాసంలో శ్రీ వేంకటేశ్వర స్వామిని కొలిసిన వారికి తమ కోరికలు నెరవేరుతాయి అని తెలిపారు.స్వామివారి అమ్మవారి అలంకరణలను చూసి భక్తజనులు మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో ఆండాళ్ గోష్ఠి భక్తబృందం వికాస తరంగిణి మహిళా భక్తులు, గోవింద మాల భక్త బృందం పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## స్కూల్ యూనిఫామ్, ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేసిన బిజెపి సీనియర్ లీడర్ రవి కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి . నీలగిరి వార్త

ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థినీ, విద్యార్థులకు సేవ చేయడంలోనే నిజమైన ఆనందం ఉన్నదిబీబిబి ట్రస్ట్ చైర్మన్ ,మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ అని అన్నారు.చదువుకు పేద ,ధనిక అనే తారతమ్యం లేదు కావున మీరంతా గొప్పగా చదువుకొని మీ తల్లిదండ్రులు కన్న కలలను నిజం చెయ్యాలిబి బి ట్రస్ట్ సెక్రటరీ, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అన్నారు.

మసీదు బండ కొండాపూర్ హై స్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత బట్టలు, ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ట్రస్ట్ యజమాన్యం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడంలో మా ట్రస్ట్ గత 20 సంవత్సరాలుగా అనేక సేవ, సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఎంతోమంది పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపమని సంతోషిస్తూ మీరంతా బాగా చదువుకొని ఈ సమాజానికి మిమ్మల్ని కన్నా తల్లిదండ్రులకు , మీకు విద్య నేర్పిన గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరుతూ,మునుముందు కూడా ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడంలోమా ట్రస్టు మీకు అందుబాటులో ఉంటుందని తెలుపుతూ విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఎవరికైనా కంటి సమస్యలు ఉన్నట్లయితే మా యొక్క సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆస్పత్రిలో ఉచితంగా కంటి పరీక్షలు చేయించి అవసరమైతే ఆపరేషన్ కూడా ఉచితంగా చేయిస్తామని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి , శ్రీనివాస్ ,సదానంద్ యాదవ్, ఆంజనేయులు సాగర్, శ్రీశైలం,రాజు యాదవ్ ,కుమార్, శ్రీకాంత్, అరుణ్ కుమార్, చంద్రశేఖర్, లక్ష్మణ్, పద్మ మొదలగు వారు పాల్గొన్నారు.

## శిల్పా ఫ్లై ఓవర్ పనుల వేగం పెంచండి

### కమీషనర్ ఇలంబర్తి పనుల పరిశీలన




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శిల్పా ఫ్లై ఓవర్ రెండో దశ నిర్మాణ పనులను మరింత వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని బల్దియా కమీషనర్ ఇలంబర్తి పేర్కొన్నారు. స్లాబ్లు సహా అనుసంధానమైన పనులు జాప్యం లేకుండా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని గచ్చిబౌలి ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను జోనల్ కమీషనర్ ఉపేందర్రెడ్డి , ప్రాజెక్టు అధికారులతో కలిసి కమీషనర్ ఇలంబర్తి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఫ్లై ఓవర్ నిర్మాణ పనుల పురోగతితో పాటు సర్వీసు రోడ్డు నిర్మాణం, ఆస్థుల సేకరణ అంశాలను జోనల్ కమీషనర్ ఉపేందర్రెడ్డి కమీషనర్కు వివరించారు. హెచ్ఎండబ్ల్యుఎస్ బ్యాలెన్స్ యుటిలిటీ షిఫ్ట్కు చర్యలు తీసుకోవాలని సదరు విభాగంతో సమన్వయం చేస్తున్నట్లు, పూర్తి కాగానే సర్వీస్ రోడ్డు పనులను మరింత వేగవంతంగా పూర్తి చేస్తామని జడ్సీ తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ పియర్స్ క్యాప్, డెక్ స్లాబ్ కాస్టింగ్ నిర్మాణ పనుల వేగం చేయాలని, సర్వీసు రోడ్డు పనులకు ఆటంకంగా ఉన్న ఆస్థుల సేకరణను చేపట్టాలని ఆదేశించారు. గచ్చిబౌలి కూడలిని మరింత విస్తరించటం ద్వారా ట్రాఫిక్ ఫ్రీగా తీర్చిదిద్దాలన్నారు. రహదారి విస్తరణలో అడ్డుగా ఉన్న కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలకుప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని కమీషనర్ స్పష్టం చేసారు. అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ పనులను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు సీఈ దేవానంద్, డీసీ ముకుందారెడ్డి, సీపీ శ్యాంకుమార్, రోడ్ వైడనింగ్ అధికారి రవీందర్, ఏసీపీ వెంకటరమణ,ఈఈ మల్లిఖార్జున్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జనవరి 27న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వేయి గొంతుల మహా ప్రదర్శనను జయప్రదం చేయాలి



### ఎంఆర్ పిఎస్ మాదిగ దండోరా సంయుక్త సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రజా గాయకులు ఏపూరు సోమన్న

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఎస్సీ ల ఎబిసిడి వర్గీకరణ సాధన కోసం మాదిగ దండోరా కళాకారులను ఏకం చేసి తెలంగాణ రాష్ట్రములోని ఉమ్మడి పది జిల్లాలలో జరిపే జన చైతన్య యాత్రలను ఎంఆర్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ డిసెంబరు 27 వ తేదిన సూర్యాపేట నుండి ప్రారంభం చేస్తారని, ప్రజా గాయకులు ఏపూరు సోమన్న అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా మాదిగ దండోరా- ఎంఆర్ పిఎస్ సంయుక్త సమావేశంలో అయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కూడ ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని హామి ఇచ్చారని, అసెంబ్లీ లో సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనకు కట్టుబడి వుండాలని ఆయన అన్నారు. ఎస్సీ ల ఎబిసిడి వర్గీకరణ ద్వారా ఎస్సీ లలోని 30 ఉప కులాలకు ప్రయోజనం కలుగుతుందని ఆయన అన్నారు. ఎంఆర్ పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ నాయకత్వం లో 30 ఏళ్లపాటు జరిగిన మాదిగల మహోన్నత పోరాటం, మానవతా పోరాటంగా చరిత్రలో నిలిచిపోతుందని ఆయన అన్నారు. ముప్పై ఏళ్ల పాటు అలుపెరుగని పోరాటం చేసిన మంద కృష్ణ మాదిగకు మద్దతుగా ఎబిసిడి వర్గీకరణ సాధన కోసం ఎంఆర్ పిఎస్ - మాదిగ దండోరా ల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రములోని ప్రతి గ్రామంలో డసెంబర్ 27 నుండి డప్పు కళాకారులతో జన చైతన్య యాత్రలను నిర్వహించి, జనవరి 27 వ తేదిన హైదరాబాదు లో ట్యాంక్ బండ్ వద్ద గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ కళాకారుల మహా కవాతును నిర్వహించి, ప్రభుత్వానికి మాదిగల శక్తిని చాటుదామని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు చింతలపాటి చిన శ్రీరాములు మాదిగ, ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులు కందుకూరి సోమన్న మాదిగ, యాతాకుల రాజన్న మాదిగ, బోడ సునీల్ మాదిగ, యర్ర వీరస్వామి మాదిగ, ములకల పల్లి రవి మాదిగ, నవిలే ఉపేందర్ మాదిగ, మేడి కృష్ణ మాదిగ, ముల్గూరి రాజు, మిర్యాల చిన్ని, శంకర్, కొంగరి సైదులు, గంట భిక్షపతి, కళారాణి తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ద్వారా సైబర్ బాధితులు పోగొట్టుకున్న నగదు తిరిగి అందజేత




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్, నీలగిరి వార్త:

"జనవరి 2024లో 1930 అనే హెల్ప్లైన్ని సైబర్ నేరాల రిపోర్టింగ్ కొరకు ప్రారంభించడం జరిగినది. ఆదేవిదముగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో సైబర్ యోధులను కూడా ఏర్పాటుచేసుకోడవడం జరిగినది. మన రాష్ట్రం యందు టిజిసిఎస్బి (తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో) ఆదేవిదముగా జిల్లాల్లో కూడా డిస్ట్రిక్ట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలను ఏర్పాటు చేసి వెంటనే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ ద్వారా గాని వెబ్సైట్ ద్వారా గాని సైబర్ నేరాల రిపోర్టింగ్ చేయడం జరుగుతున్నది. తద్వారా బాదితులు పోగొట్టుకున్న నగదు భద్రపరిచే అవకాశం కలదు.

ఈ నెల 14 న జరిగిన లోక్ అదాలత్ ద్వారా మన జిల్లాలో సైబర్ నేరస్తుల మోసాలకు గురి అయిన 64 మంది బాదితుల యొక్క వెల కట్టలేని విలువైన రూ. 9,14,599/- బాదితులు తిరిగి పొందే విధముగా కోర్ట్ ద్వారా వివిద బ్యాంక్ అధికారులకు ఉత్తర్వులు జారి చేయడం జరిగినది. గత లోక్ ఆధాలత్ నందు కూడా 62 కేసులలో 12 లక్షలు బాదితులకు తిరిగి ఇవ్వడం జరిగినది.

లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించబడిన సైబర్ కేసుల వివరాలు

25 వేల లోపు నగదు మోసపోయిన కేసులు-(32),

25 వేల పై బడిన నగదు మోసపోయిన కేసులు-(32),

మొత్తం కేసులు (64)

మొత్తం నగదు-9,14,599.

సైబర్ మోసాలలో ముఖ్యంగా క్రెడిట్/డెబిట్ కార్డ్ మోసాలు, ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ మోసాలు, ఫెడ్ ఈఎక్స్, బ్లూ డార్ట్, కంపెనీల వలె నకిలీ కస్టమర్ కేర్ సర్వీస్ మోసాలు, ఆదాయపు పన్ను మోసాలు, ఏటీఎం కార్డ్ని బ్లాక్ చేయడం, పరిమితి పెంపుదల, కేవైసీ అప్డేషన్, పాన్ కార్డ్ లింకేజీ, కార్డ్ రీప్లేస్మెంట్ మరియు రివార్డ్ పాయింట్ల పేరుతో మోసగాళ్లు అమాయక ప్రజలను మభ్యపెట్టి మోసలకు గురిచేయుచున్నారు.

ప్రజలందరూ ఎప్పటికప్పుడు సైబర్ మోసాగాళ్ల మోసాల తీరులు తెలుసుకొని వాటి బారీనా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎట్టి పరిస్తుతులలో కూడా ఏటీఎం పిన్ నంబర్ కానీ మన సెల్ ఫోన్ లకు వచ్చిన ఓటిపి లను కానీ ఎవరికి తెలియజేయరాదు.

ఇప్పటి వరకు సైబర్ బాధితులు పోగొట్టుకున్న 229 కేసులలోని 33,14,895/- రూపాయల నగదును తిరిగి ఇప్పించడం జరిగినది.

## టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్కు శుభాకాంక్షలు తెలిపిన ఏఐసిసి కో అర్డినేటర్ సిద్దెంకి కృష్ణా రెడ్డి



హయత్ నగర్ నీలగిరి వార్త (డిసెంబర్ 16):

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి చేపట్టి సోమవారం నాటికి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఏఐసిసి కో అర్డినేటర్ సిద్దెంకి కృష్ణా రెడ్డి, వారితో పాటు వానం చంద్రశేఖర్, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పాలడుగు నాగార్జున్ (ఎలక్టెడ్), మున్సిపల్ యూత్ అధ్యక్షుడు పాలడుగు నితిన్ (ఎలక్టెడ్) ఉన్నారు.

## నేడు రైతు నేస్తం కార్యక్రమం



అబ్దుల్లాపూర్ మెట్ నీలగిరి వార్త (డిసెంబర్ 16):

మండలం కేంద్రం లోని రైతు వేదిక వద్ద మంగళవారం ఉదయం 10 గంటలకు రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో యాసంగి పంటలు సస్యరక్షణ చర్యలు గురించి శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించడం జరుగుతుందని, కావున రైతులు అందరు పాల్గొని, శాస్త్రవేత్తలు ఇచ్చే సలహాలు సూచనలను తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారులు కోరారు.

## ఏపీజీవీబిని తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా జనవరి 2025 నుంచి అమలోకి:మేనేజర్



మర్రిగూడ నీలగిరి వార్త డిసెంబర్ 16:

మండలంలోని ఏపీజీవిబీ బ్యాంకు ను తెలంగాణ గ్రామీణ బ్యాంకు గా జనవరి 2025నుంచి అమల్లోకి వస్తుందని ఖాతాదారుల తమఅకౌంట్ నెంబరు అదే కొనసాగుతుందనిఆందోళన చెందాల్సిన అవసరం లేదని లెంకలపల్లి బ్రాంచ్ మేనేజర్ బి. జగదీశ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## లింగాల కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణానికి చెందిన రుద్రంగి వాస్తవ్యులు న్యాయవాది లింగాల వెంకటేశ్వరరావు నారాయణరావు ప్రసాద్ రావు తల్లి భారతి దేవి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ కుటుంబ సభ్యులను సోమవారం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు వారి వెంట జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య నాయకులు రాఘవరెడ్డి మహేష్ రెడ్డి కృపాల్ డాక్టర్ శ్రీనివాస్ ఉప్పులేటి గణేష్ గెంటే ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# భారత రాష్ట్ర సమితి కామారెడ్డి నియోజకవర్గ నాయకులకు, పార్టీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే విజ్ఞప్తి

**బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిర సనగా... రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కామారెడ్డి నియోజకవర్గాల్లో నేడు ఉదయం 11 గంటలకు కామారెడ్డి పట్టణంలోని రైల్వే కమాన్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేస్తారు.కావున కామారెడ్డి నియో జకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు యువజన విభాగం మహిళా విభాగం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ తదితర విభాగాల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయగలరని జూకంటి ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, చెలిమెల భాను ప్రసాద్ నేత బీఆర్ఎస్ యువజన విభాగం కామారెడ్డి పట్టణ అధ్యక్షులు కోరారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించండి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూమి సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, అంగన్ వాడీ భవనాలు, తదితర సమస్యలపై అర్జీలను దరఖాస్తు దారులు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటి వరకు ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తుల పై సమీక్షిస్తూ, ఆయా అధికారులు చర్యలు తీసుకోవాలని, పెండింగులో ఉన్న దరఖాస్తులను పరిశీలించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే వేగవంతం చేయాలనీ, మండల అధికారులు సూపర్ చెక్ చేయాలని అన్నారు. అవసరమైన లాగిన్ లు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఇంటింటి సమగ్ర సర్వే ఆన్లైన్ లో పొందుపరచాలని తెలిపారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, పలు శాఖల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో వైభవంగా అయ్యప్ప పడిపూజ

**అయ్యప్ప అభిషేకాన్ని కనులారా వీక్షించిన మాలధారులు.**

**బీరన్న దేవాలయ ప్రాంగణంలో ప్రతిధ్వనించిన అయ్యప్ప శరణు ఘోష**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

స్వామి శరణం.. అయ్యప్ప శరణం.. భగవాన్ శరణం భగవతి శరణం.. బీరన్న దేవాలయ ప్రాంగణం అయ్యప్ప శరణు ఘోషతో ప్రతిధ్వనించింది. రంగశాయిపేట అయ్యప్ప సేవా పరపతి సంఘం అధ్యక్షుడు 23వ మాలధారణ కొల్లూరి యోగానంద్ గురుస్వామి ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేట బీరన్న దేవాలయ ప్రాంగణంలో అయ్యప్ప పడిపూజ వైభవంగా నిర్వహించారు. పడిపూజకు గ్రామంలోని వందలాదిమంది అయ్యప్ప మాలధారులు, భక్తులు హాజరయ్యారు. గురుస్వాములు, వేద బ్రాహ్మణులైన వెలిదే నరసింహమూర్తి, బ్రహ్మ శ్రీ వెలిదే ప్రదీప్ శాస్త్రీ ల మంత్రోచ్చారణలతో అయ్యప్ప స్వామికి అభిషేకం కమనీయంగా కన్నుల పండగగా జరిగింది. అయ్యప్ప అభిషేకం వీక్షించిన భక్తులు, మాలాధారులు తన్మయత్వం చెందారు. వివిధ రకాల పంచామృతాలు, పండ్లతో అయ్యప్ప స్వామిని అభిషేకించారు. కొల్లూరి యోగానంద్ గురుస్వామి ఆలపించిన అయ్యప్ప కీర్తనలతో, భజనలతో బీరన్న దేవాలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు బిక్ష, భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. ఈ పడిపూజ కార్యక్రమానికి బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కర్నె రవీందర్, కత్తి ఎల్లాగౌడ్, బజ్జూరి వీరేశం, అనుమాండ్ల రమేష్, గంద్రాతి కుమార్, పాల రంజిత్, కొండ్రెడ్డి నవీన్ రెడ్డి, కుంట శ్రీధర్, అడుప వేణు, కంచ మల్లయ్య, సుధాకర్, దయాకర్, గురుస్వాములు, అయ్యప్ప స్వాములు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఆది శ్రీనివాస్‌కు ఫోటోలు దిగడంలో వున్న శ్రద్ధ ఆలయ అభివృద్ధిలో లేదు: చల్మెడ

**స్థానిక ఎమ్మెల్యే మాటిమాటికీ ప్రతిపక్ష పార్టీలను విమర్శిస్తున్నారు**

**కోడెల పోషణను విస్మరించి రైతులకు ఇస్తామని చెప్పడం సిగ్గుచేటు**

**1734 కోడెలపై ఆది శ్రీనివాస్ స్పందించాలి..**

**ఎమ్మెల్యే ఒత్తిడి మేరకే ఆలయ ఈవో పిర్యాదు చేయలేదా.?**

**వేములవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో చల్మెడ వ్యాఖ్యలు**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న కోడెలను కళేబరాలకు తరలించడం చాలా బాధాకరం కోడెల విషయంలో భక్తుల ప్రజల మనోభావాలు దెబ్బతీశారు ఆలయంలో ఇంత జరుగుతున్నా ఇప్పటివరకు స్థానిక ఎమ్మెల్యే స్పందించడం లేదు ఎందుకో.? దేశంలో ఎక్కడ లేని ఆనవాయితీ రాజన్న సన్నిధిలో ఉంది శివునికి అత్యంత ప్రీతికరమైన వాహనం నంది వాహనం భక్తుల కోరికలు తీర్చుకునే ప్రక్రియలో కోడెను కట్టడం ఆనవాయితీ దేశంలో ఎక్కడ ఇది లేదు భక్తుల మనోభావాలను దెబ్బతీసే కాంగ్రెస్ నాయకులు విషయంపై స్పందించాలి రాజన్న ఆలయానికి ఏటా రూ.119 కోట్లు వస్తే 22కోట్ల కోడేలతో వస్తున్నాయి ఆదాయంలో కేవలం రూ. 2కోట్లు మాత్రమే పోషణకు కోడెలకు కేటాయిస్తున్నారు.

# జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయిలో పాల్గొని రాణించాలి





**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో చీఫ్ మినిస్టర్స్ కప్ 2024 జిల్లా స్థాయి పోటీలను కలెక్టరు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, చీఫ్ మినిస్టర్స్ కప్ 2024 సందర్భంగా జిల్లాలో గ్రామీణ, మండల స్థాయిల్లో క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందని, ఈ రోజు నుండి ఈ నెల 21 వరకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుచున్నదనీ తెలిపారు. 16 ఈవెంట్స్ లో 323 క్రీడాకారులు జిల్లా స్థాయిలో పాల్గొంటున్నారని తెలిపారు. సి.ఎం. కప్ 2024 క్రీడల్లో 8000 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, ఇందులో 2000 మంది క్రీడాకారులు సెలెక్ట్ కావడం జరిగిందని తెలిపారు. గెలుపు ఓటమి లు కాకుండా పాల్గొనడం అనేది ముఖ్యం అని అన్నారు. జిల్లా స్థాయి క్రీడా కారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ ను కనబరచాలనీ తెలిపారు. జాతీయ స్థాయి క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఆటలతో పాటు చదువులో రాణించాలని అన్నారు. క్రీడల పట్ల ముఖ్యమంత్రి సానుకూలం అని, క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ మాట్లాడుతూ, జిల్లాలోని 25 మండలాల్లో 8 వేల మంది క్రీడాకారులు పాల్గొన్నారని, చదువుతో పాటు సాంస్కృతిక, క్రీడల ల్లో రాణించాలని తెలిపారు. క్రీడల్లో ఆడి ఓడిన చింతించకూడదని , జిల్లా స్థాయి వరకు రావడం అభినం దనీయమన్నారు. జిల్లాకు సి.ఎం. కప్ తీసుకురావాలని కోరారు. జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి జగన్నాథన్ మాట్లాడుతూ గ్రామ, మండల స్థాయిల్లో గెలుపొందిన క్రీడాకారులు 323 మంది జిల్లా స్థాయిలో ఆడుతున్నారని తెలిపారు. అనంతరం జిల్లా స్థాయి క్రీడలను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, వార్డ్ కౌన్సిలర్ వనిత రాం మోహన్, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్స్, పి.ఈ.టీ.లు, పలు అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడా కారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ శబరిమాత పాదుకల పూజ

**అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు...**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

తాడ్వాయి మండల కేంద్రంలోని శ్రీ శబరిమాత ఆశ్రమం పక్కనే ఉన్న విశాలమైన గుట్టపైన శ్రీ శబరిమాత పాదుకల పూజోత్సవ కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పాదుకాపూజోత్సవ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక మీద అమ్మవారి పాదుకల పూజకు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు సైతం అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొని శ్రీ శబరి మాత ఆశీస్సులు పొందారు. ఉదయం నుంచి ఆశ్రమ ఆవరణలో ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సుప్రభాతము ధ్యానంతో మొదలైన కార్యక్రమాలు రాత్రి నిర్వహించిన ప్రత్యేక భజన కీర్తనలతో ముగిశాయి. కరీంనగర్ ఇండియన్ తాడ్వాయి అదిలాబాద్ బీదర్ కరీంనగర్ మహారాష్ట్ర నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక భజన కీర్తనలు నిర్వహించారు.

ఉదయం శ్రీ శబరి మాత అమ్మవారి పాదుకలను ప్రత్యేక వాహనంలో ఉంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. అమ్మవారి పాలకులను దర్శించుకోవడానికి భక్తులు పోటి పడ్డారు. ఊరేగింపులో కళాకారులు నిర్వహించిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్ని సౌకర్యాలు సమకూర్చారు. ప్రత్యేకంగా వివిధ దూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమంలో ఇలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ఉత్సవాలకు విచ్చేసిన భక్తులు శ్రీ శబరిమాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# కెఎంసి పూర్వ వైద్య విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**50 ఏళ్ల తర్వాత కలయిక**

**పంచుకున్న అలనాటి జ్ఞాపకాలు.**

**నాటి తరగతి గదుల్లోనూ తడిమి చూసిన విద్యార్థులు.**

**నాటి గురువులకు ఘనంగా సన్మానం.**

**కళాశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని నిర్ణయం.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

1974 బ్యాచుకు చెందిన విద్యార్థులంతా 50 ఏళ్ల తర్వాత కలుసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అలనాటి బ్యాచుకు చెందిన విద్యార్థులంతా ప్రస్తుతం వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడ్డారు. అనేకమంది వైద్యరంగంలో ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్నారు. వారి సమాచారాన్ని సేకరించి పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ఏర్పాట్లు చేశారు. తాము చదువుకున్న కాకతీయ వైద్య కళాశాలలను వేదికగా ఎంచుకున్నారు. కాలేజీ క్యాంపస్ లోని ఎన్ఆర్ఐ హాలులో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం కన్నుల పండువగా నిర్వహించారు. వరంగల్ తో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా ఈ అపూర్వ సమ్మేళనానికి వచ్చారు. వివిధ ప్రాంతాలతో పాటు అమెరికా, ఆస్ట్రేలియా, అహ్మదాబాద్, కేరళ తదితర ప్రాంతాల నుండి వచ్చిన వారు వీరిలో ఉన్నారు. 50 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు పరస్పరం ఆప్యాయతతో ఆలింగనం చేసుకున్నారు. అలనాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు. కుటుంబ వివరాలను పరస్పరం తెలియచేసుకున్నారు. అంతేకాకుండా కాలేజీలో అప్పుడు తాము చదువుకున్న క్లాస్ రూములను సందర్శించారు. అర్ధ శతాబ్దపు అపూర్వ విద్యార్థుల సమ్మేళనంలో 44 మంది కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. అప్పటి బ్యాచ్ కి చెందిన కొందరు పూర్వ విద్యార్థుల్లో చనిపోయారు. వారికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. స్థానికంగా ఉన్న పూర్వ విద్యార్థులు డాక్టర్ పోలా నటరాజ్ , డాక్టర్ కె.తిరుపతిరెడ్డి, డాక్టర్ ఏ.రవీంద్ర, డాక్టర్ కె.ప్రదీప్ రెడ్డి ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి అవసరమైన ఏర్పాట్లు చేసి కార్యక్రమ విజయవంతంలో సఫలీకృతులయ్యారు. ఈ సమ్మేళనంలో అప్పటి గురువులు డాక్టర్ పి.నరసింహ రెడ్డి, డాక్టర్ శేఖర్ రెడ్డి, డాక్టర్ బుచ్చిరెడ్డి, డాక్టర్ క్రాంతిరావు, డాక్టర్ దామోదర్ కౌశికర్, డాక్టర్ శశికుమార్, డాక్టర్ ఏకనాధం తదితరులను ఘనంగా సత్కరింరించి జ్ఞాపికలను అందచేశారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

# దొంగతనంపై కేసు నమోదు చేసిన పోలీసులు

ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన ఎండి ఫరూక్ అహ్మద్ గత ఎనిమిది సంవత్సరాల నుండి ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లో ట్రాన్స్ఫార్మర్లను బిగించడం లాంటి పనులను కాంట్రాక్ట్ తీసుకుని పూర్తి చేస్తాడు. ఇట్టి పనులకు సంబంధించిన వస్తువులను అతని ఇంటిముందు ఉన్న గోదాములో ఉంచుతాడు. తేదీ 14.12.2024 నాడు రాత్రి అందాజ 08.00 గంటలకు అతను ముగించుకుని గోదామికి తాళం వేసి ఇంట్లోకి వెళ్లి తిని పడుకున్నాడు. తిరిగి ఈరోజు తేదీ 16.12.2024 నాడు ఉదయం ఏడు గంటలకు గోదాం దగ్గరకు వెళ్లి చూడగా తాళం పగలగొట్టబడి తలుపులు తెరిచి ఉన్నవి. అతను లోపలికి వెళ్లి చూడగా ఎలక్ట్రిసిటీకి సంబంధించిన కొన్ని వస్తువులు కనబడుటలేదు. ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు గోదాము తాళం పగలగొట్టి దానిలో గల ఎలక్ట్రిసిటీకి సంబంధించిన వస్తువులను దొంగలించినారు అని గ్రహించినాడు. అట్టి వస్తువుల విలువ సుమారు 50,000/- వరకు ఉంటుంది అని ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

టీజీపిఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు సోమవారం ముగిసాయు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో హాజరు శాతం అంతంత మాత్రంగానే నమోదైనట్లు తెలుస్తోంది. జిల్లా కేంద్రంలోని పలు పరీక్ష కేంద్రాలను కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. కేంద్రాల వద్ద వసతులపై ఆరా తీశారు. అయితే రెండో రోజు అభ్యర్థుల హాజరు వివరాలు ఇవ్వడానికి అధికారులు నిరాకరించారు. టీజీపీఎస్సీ నుంచి వివరాలు ఇవ్వొద్దని సమాచారం ఉందని అధికారులు బదులిచ్చారు.

# వీదికి ఎక్కిన గోవిందరాజుల స్వామి ఆలయ అర్చకుల పంచాయతీ

**మితిమీరిన రాజకీయ జోక్యంతో అర్చకుల మధ్య విభేదాలు.**

**చోద్యం చూస్తున్న దేవాదాయ శాఖ అధికారులు.**

**దేవాదాయ శాఖ మంత్రి సొంత నియోజకవర్గంలోని పరిస్థితి.**





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలోని ప్రసిద్ధ గోవిందరాజుల గుట్ట ఆలయంలో అర్చకుల మధ్య వివాదం గతి కొద్ది రోజులుగా నడుస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే కొండా సురేఖ ప్రాతినిధ్యం వాయించడంతోపాటు దేవాదాయ శాఖ మంత్రి కావడంతో ఈ దేవాలయంపై ప్రత్యేక దృష్టి సారించి పలు అభివృద్ధి పనులకు అంకురార్పణం చేశారు. ఈ ఆలయం కు కొన్ని సంవత్సరాల నుండి అర్చకులు వంతుల వారిగా పూజలు నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలో గత కొన్ని రోజులుగా ఈ ప్రాంతంకు సంబంధించిన కార్పొరేటర్ ఆలయ విషయంలో తల దూరుస్తూ పలు విభేదాలకు కేంద్ర బిందువు అవుతున్నట్లు సమాచారం. ఈ విభేదాలు ఆలయ అధికారి దృష్టికి మరియు సంబంధిత శాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన పని కూడా ఎలాంటి మార్పు రాకపోవడంతో అర్చకులు సోమవారం వర్గాలుగా విడిపోయి ఒకరిపై ఒకరు పత్రికా సమావేశాలు నిర్వహించి ఒకరిని ఒకరు నిందించుకునే స్థాయికి దిగజారారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు కలగజేసుకొని ఆలయ నిర్వహణలో రాజకీయపరమైన జోక్యం లేకుండా అభివృద్ధి పదంలో ముందుకు పోయాలా చూడాలని అర్చకులు విన్నపించుకుంటున్నారు.

# తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర డాక్టర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నిక



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హైదరాబాద్ లో జరిగిన గంగపుత్ర వైద్యుల రాష్ట స్థాయి సదస్సులో తెలంగాణ రాష్ట గంగపుత్ర డాక్టర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన హనుమకొండకు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ తుంగతుర్తి సనత్ గంగపుత్రను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి నూతనంగా ఎన్నికైన డాక్టర్ల రాష్ట కార్యవర్గానికి అభినందలు తెలుపిన అనంతరం తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుతూ వైద్య విద్యలో ప్రతిభ కలిగిన నిరుపేద గంగపుత్ర విద్యార్థుల విద్య వికాసమునకు కృషి చేస్తూ నిరుపేద గంగపుత్ర వయోవృద్దులకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ గంగపుత్రుల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు.

## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 16:
ప్రజావాణిలో వచ్చిన వినతులను సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఖమ్మం మదీన మసీదు అధ్యక్షుడు ఎం.డి. హకీం ముస్తఫా నగర్ ఏరియాలోని మైనారిటీలకు ఖబరస్తాన్ ఏర్పాటుకు భూమి కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన చింతలపాటి చెన్నారావ్ మన ఊరు మన బడి పథకం క్రింద తల్లాడ మండలం కుర్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 45 లక్షల విలువ గల పనులు చేశానని, అందులో 10 లక్షల వరకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, త్వరగా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యా శాఖ అధికారికు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.
ముదిగొండ మండలం వల్లభి గ్రామానికి చెందిన కృష్ణవేణి వల్లభి గ్రామం నందు అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ పోస్ట్ ఖాళీ అయినందున ఎస్టి కులస్తురాలైన తనకు అవకాశం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ నిబంధనల ప్రకారం పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.
తల్లాడ గ్రామానికి చెందిన ఈలప్రోలు అంజలి ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణిలో డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో భూ నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**ఐటీడీఏ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రాలు అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు**



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త
సింగరేణిలో భూ నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ మణుగూరు ఏరియా సామాజిక సేవకులు కర్నే బాబురావు సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో హెచ్ డేవిడ్ రాజు సహాయ ప్రాజెక్టు అధికారికి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా ఎస్ఎంఎస్ ప్లాంట్ (%జుఇజూశ్రీశీంఱజవం%) మరియు ఇతర సింగరేణి సివిల్ మరియు పర్చేస్ విభాగపు పనులలో పలు ఖాళీలు ఉన్నాయని, కాగా కాంట్రాక్టర్లు ఆ పనులను గుట్టు చప్పుడు కాకుండా అమ్ముకుంటున్నారని, సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ పనులలో కాంట్రాక్టర్ అమ్ముకున్న విషయాన్ని సాక్షాధారాలతో సహా నిరూపించామని తెలిపారు. ఎస్ఎంఎస్ ప్లాంట్, ఇన్ చార్జ్ నరసింహస్వామి, ఓసి-2 ఆయిల్ బ్యారెల్స్ లోడింగ్ అన్ లోడింగ్ మరియు ఇతర పనులలో మణుగూరు ఓసి ప్రభావిత గ్రామమైన తిర్లాపురం గ్రామ నిరుద్యోగులకు తొలి ప్రాధాన్యతగా కొత్త మల్లేపల్లి, న్యూ ఎగ్గడి గూడెం, అయోధ్య నగర్, కొత్త కొమ్ముగూడెం, కొత్త కొండాపురం, కొత్త పద్మ గూడెం, మదీనా నగర్, రైల్వే స్టేషన్ బీసీ కాలనీ, జయశంకర్ నగర్, కెసిఆర్ నగర్ గ్రామాలకు చెందిన నిర్వాసిత కుటుంబాల నిరుద్యోగులకు కూడా ఉపాధి కల్పించే విధంగా మరియు పైన తెలిపిన పిడిఎఫ్ లతోపాటు పి ఏ పి లు మరియు సింగరేణి కార్మికుల వారసులు స్థానికులకు ఓబి కంపెనీలలో 80% ఉపాధి కల్పించే విధంగా న్యాయం చేయాలని కోరారు. అలాగే సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ విభాగంలో డబ్బులు కట్టి నష్టపోయిన నలుగురు నిరుద్యోగులకు కూడా ఉపాధి కల్పించాలని అధికారులను వినతిపత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు.

## రైతు సమస్యలపై సీపీఐ ధర్నా

**రూ.2లక్షల పైన రుణమాఫీ స్పష్టమైన ప్రకటన చేయాలి - సీపీఐ**




సింగరేణి నీలగిరి వార్త

సింగరేణి(కారేపల్లి డిసెంబర్16)రైతు సమస్యలపై సీపీఐ సోమవారం కారేపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించింది. రైతు రుణమాఫీ,రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా నుద్దేశించి సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులందరికి రుణమాఫీ అంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత షరతుల పేరుతో కొర్రీలు పెడుతుందన్నారు.రూ. 2లక్షల పైన రుణాలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయక పోవటం, బ్యాంకర్లు రుణాల వసూళ్ల పక్రియ మొదలు పెట్టటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. రూ.2లక్షల పైన ఉన్న రుణాలపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.పట్టాదారు పాస్ బుక్ లేకుండా పహాణీలపై రైతులు రుణాలు పొందారని వారికి రుణా మాఫీ చేయటం లేదని ఇది సహించరానిదన్నారు.రైతు భరోసా ఇస్తానని ఒక సీజన్ గడిచి రెండో సీజన్ వచ్చిందని భరోసా పైకం రైతులకు అందలేదన్నారు.రెండు సీజన్ల భరోసా పైకం ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు తాత వెంకటేశ్వర్లు,ఉంగరాల సుధాకర్, మండల నాయకులు ముత్తినేని మోహన్‌రావు,బట్టు సంగయ్య,పండగ వెంకటేశ్వర్లు,గుగులోత్ మంగు,ఇస్లావత్ బావుసింగ్,హర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సికేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్‌లోని సికేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఇన్ పేషంట్, ఔట్ పేషంట్, నవజాత శిశువులకు అందిస్తున్న వైద్య సేవల గదులతోపాటు ల్యాబ్,పరిపాలన విభాగం, ఆంటీనేటల్ వార్డ్, లేబర్ గది, పోస్ట్ నెటల్ వార్డ్, ఆపరేషన్ థియేటర్,ఫార్మసీ స్టోర్, కిచెన్ లను కలెక్టర్ పరిశీలించారు. వైద్య సేవలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. సమీకృత సలహా పరీక్ష(ఐసీటీసీ) కేంద్రాన్ని, అదేవిధంగా ఆసుపత్రిలోని హెచ్ఐవి టెస్ట్ సెంటర్ను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని ఐపి, ఓపీ సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.
ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు బాలింతలు నవజాత శిశువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలను అందించాలన్నారు. ఆసుపత్రిలో ఏవైన ఇబ్బందులు ఉంటే పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో వర్తించే వివిధ జబ్బులకు సంబంధించిన వివరాలతో కూడిన జాబితాను ప్రదర్శించేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలతో అందుతున్న వైద్యం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రికి ప్రతిరోజు 300 మంది పేషంట్లు వస్తున్న దృష్ట్యా ప్రస్తుతమున్న రెండు ఓపి కౌంటర్లకు అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ వ్యవస్థ మెరుగుపరుచుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా వంటగదిను కలెక్టర్ స్వయంగా సందర్శించి సరుకుల నాణ్యతను, వండిన వంట పదార్థాలను పరిశీలించారు.ఆసుపత్రి డాక్టర్లతో పాటు సిబ్బంది అందరికీ బయోమెట్రిక్ అటెండెన్స్ తో పాటు ఐ డి కార్డులు అందజేయాలన్నారు.
ఆస్పత్రి ఇరువైపులా వెంటనే సీసీ కెమెరాలు అమర్చుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పేషెంట్లకు ప్రతి ఔషధం ఆస్పత్రి నుండే అందజేయాలని బయట నుండి పేషెంట్ల ద్వారా తెప్పించినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఫార్మసీలో అధికంగా తక్కువగా వినియోగించే ఔషధాల వివరాలు ఫార్మసిస్టును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో మల్టీ ప్యారా మానిటర్ను ప్రారంభించారు.
ఆసుపత్రిని, పరిసరాలను పరిశీలించి పనికిరాని వస్తువులను పరిసరాలలో పేరుకొని ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. పరిసరాలలో ఎలుకల నివారణ నిమిత్తం కాంక్రీట్ వేయాలని సూచించారు. పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించడంలో భాగంగా వారి సౌకర్యార్థం కావలసిన పరికరాలు, సిబ్బంది తదితర వివరాలను ఉన్నతాధికారులకు పంపుటకు గాను వెంటనే సమర్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షర్మిల, ఆర్ ఎం ఓ లు డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ సత్య జిత్ రే , ఏవో సాజిద్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టి ఎన్ జి ఓస్ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుక

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 16
క్రైస్తవులు అత్యంత పవిత్రంగా ఆచరించే క్రిస్మస్ పర్వదినం సందర్భంగా స్థానిక టి ఎన్ జి ఓస్ ఫంక్షన్ హాల్లో సెమి క్రిస్మస్ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో క్రైస్తవ కుటుంబాలకు చెందిన ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ క్రిస్మస్ శాంతికి ప్రతీక అన్నారు. ఏసుక్రీస్తు ఎన్నో ఇబ్బందులకు గురైనప్పటికీ తన శాంతి సందేశాన్ని ప్రపంచానికి తెలియపర్చారన్నారు. అతను చూపిన క్షమాగుణం అలవార్చుకోవాలని హితావుపలికారు. పరిశుద్ధాత్మతో జన్మించి శాంతి కోసం, కమాగుణం, పాపులను క్షమిచలని, పేదలను అక్కున చేర్చుకునే అలవాటు అలవర్చుకోవాలని గొప్ప ఉద్దేశాన్ని ప్రపంచానికి చాటిచెప్పారని, దీనికోసం తన ప్రాణాన్ని సైతం తృణప్రాయంగా అర్పించారని కొనియాడారు. అయన ఉపదేశాలు సర్వదా ఆచరనీయం అని పేర్కొంటూ వాటిని అలవార్చుకోవాలని కోరారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా విచ్చేసిన టి జి ఓస్ రాష్ట్ర అధ్యక్షులు జె ఏ సి సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, జె ఏ సి కో కన్వీనర్ ఉపాధ్యాయ సంఘ నాయకులు. దేవరకొండ సైదులు, టి జి ఓస్ జిల్లా అధ్యక్షులు కాస్తాల సత్యనారాయణ, కార్యదర్శి మోదుగు వేలాద్రి , టి ఎన్ జి ఓస్ యూనియన్ నాయకులు కొణిదెల. శ్రీనివాస్,



గుంటుపల్లి. శ్రీనివాస్, జడ్ ఎస్ జయపాల్, కొమరగిరి దుర్గప్రసాద్, రమేష్, శ్రీధర్ సింగ్, హరికృష్ణ, తాల్లూరి శ్రీకాంత్, శ్రీధర్ సింగ్, చంద్రశేఖర్, బిట్టా ప్రవీణ్, గురుమూర్తి, గంగవరపు బాలకృష్ణ, రాధాకృష్ణ, పెద్దపుల్లయ్య, అవినాష్, ప్రవీణ్, అనంతరాములు, సి హెచ్ కృష్ణ, శ్రీనివాసరావు, కందుల విజయ్, మమత, అలాగే నాల్గవ తరగతి యూనియన్ అధ్యక్షులు బిక్కు, కార్యదర్శి వెంకటరమణ, నాలుగోతరగతి ఉద్యోగులు హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు కోడి లింగయ్య ,డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకటేశ్వరావు, ఈ కార్యక్రమానికి పాస్టర్లు సత్యపాల్, నామా శ్యాంసుందర్ లు క్రిస్మస్ యొక్క గొప్పతనాన్ని తెలియజేసి కేక్ కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారణకై చలో అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయండి

**పి డి ఎస్ యూ డివిజన్ కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్**

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త:



రాష్ట్ర బడ్జెట్లో విద్య రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలను విద్యార్థుల ఆత్మహత్యలను నివారించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రియాంబర్స్మెంట్, మెస్, కాస్మోటిక్ చార్జీల బకాయిలను విడుదల చేయాలని, పీజీ డిగ్రీ సెల్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలని అమ్మ ఆదర్శ పాఠశాలల సంపూర్ణ భవనాలు నిర్మాణాలు, గురుకులాలు సంక్షేమ వసతి గృహాలకు సొంత భావన నిర్మాణాలు పూర్తి చేయాలని ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, జిల్లాలోని నూతన జేఎన్టీయూ సబ్ క్యాంపులో మౌలిక వసతులు కల్పించి సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న కార్పోరేట్ ప్రవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థి సంఘం పి డి ఎస్ యూ భద్రాచలం డివిజన్ కమిటీ పిలుపు నిచ్చింది.

## నిరాధారమైన ప్రచారం సరికాదు

**బ్లాక్ మెయిల్ కు పాల్పడితే కఠిన చర్యలు ..తహసిల్దార్ సంపత్ కుమార్**



సింగరేణి నీలగిరి వార్త

సింగరేణి(కారేపల్లి డిసెంబర్16) మండలంలోని నిరాధారమైన వార్తలు రాసి అధికారుల మనోభావాలను దెబ్బతీయటం సరికాదని సింగరేణి తహసీల్దార్ సంపత్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. రెండు రోజులుగా కొన్ని సోషల్ మీడియా పత్రికల్లో వస్తున్న నిరాధారమైన వార్తలను ఆయన ఖండిరచారు. సింగరేణి తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి పథకంలో ఎలాంటి అవకతవకలు జరగలేదన్నారు. జరగని తప్పులు జరిగినట్లు చిత్రీకరించి బ్లాక్ మెయిల్ కి పాల్పడటం సరికాదన్నారు. ఆధారాలు లేకుండా అధికారులపై వార్తలు రాసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏ ప్రభుత్వ పథకమైన అన్ని దశలో పరిశీలన తర్వాతనే తమ వద్దకు వస్తాయన్నారు. నిబంధనల మేరకే తాము దరఖాస్తులను ఫార్వర్డ్ చేస్తామని తెలిపారు. తహస్దీర్ పై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న వారి పై చట్టపరమైన చర్యలుతీసుకుంటామని పేర్కొన్నారు.

## రేపు సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా 22వ మహాసభలు

**18, 19 తేదీల్లో సత్తుపల్లిలో నిర్వహణ**

**600 మందికి పైగా ప్రతినిధులు, పరిశీలకులు**

**హాజరుకానున్న బీవీ రాఘవులు, తమ్మినేని**

**సీపీఐ (ఎం) అంటేనే నిత్యం పోరాటాలు**

**పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 16:
సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా 22వ మహాసభలు సత్తుపల్లి పట్టణంలో ఈనెల 18, 19 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. మొత్తం ఈ మహాసభలకు 600 మందికి పైగా ప్రతినిధులు, పరిశీలకులు హాజరవుతారని చెప్పారు. సీపీఐ (ఎం) అంటేనే నిత్యం పోరాటాలని తెలిపారు. భవిష్యత్తు ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించుకునేందుకు ప్రతి మూడేళ్లకోసారి గ్రామం నుంచి జాతీయస్థాయి వరకు మహాసభలు నిర్వహించి, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునే సంస్కృతి ఒక్క సీపీఐ (ఎం) పార్టీకే ఉందని స్పష్టం చేశారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నున్నా మాట్లాడారు. ఈ మహాసభలకు సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సాయిబాబు హాజరవుతారని వివరించారు. మహాసభల ప్రారంభానికి ముందు సత్తుపల్లి డివిజన్ కార్యాలయం నుంచి మహాసభల ప్రాంగణం వరకు ప్రదర్శన నిర్వహిస్తామని చెప్పారు.
శాఖ నుంచి జాతీయస్థాయి వరకు కార్యవర్గం
సీపీఐ (ఎం) గ్రామ శాఖ నుంచి జాతీయ స్థాయి వరకు ప్రతి మూడేళ్లకోసారి మహాసభలు నిర్వహించి కార్యవర్గాన్ని ఎన్నుకునే ఆనవాయితీ దేశంలో సీపీఐ (ఎం) పార్టీకి మాత్రమే ఉందన్నారు. దీనిలో భాగంగా ఖమ్మం జిల్లాలో 516 శాఖ మహాసభలు, 28 మండల, పట్టణ మహాసభలు, ఐదు డివిజన్ మహాసభలు నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు చెప్పారు.

**నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు**

సీపీఐ (ఎం) అంటేనే పోరాటాలు.. ప్రతి మూడేళ్లకోసారి నిర్వహించే మహాసభల్లో ఉద్యమాల రూపకల్పన పై కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. గడచిన మూడేళ్లలో సీపీఐ (ఎం) నిర్వహించిన ముఖ్యమైన పోరాటాల గురించి వివరించారు. 2022 అక్టోబర్ లో అశ్వారావుపేట - అదిలాబాద్ వరకు రోడ్లు దిగ్బంధించి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మెడలు వంచి జిల్లాలో 8 వేల పోడు పట్టాలు సాధించుకున్నామని గుర్తు చేశారు. ల్యాండ్ ఫూలింగ్ లో భాగంగా ప్రజల నుంచి తీసుకున్న 820 ఎకరాల భూములను కాపాడగలిగామని చెప్పారు. 350 గ్రామాల్లో కూలి పోరాటాలు నిర్వహించామని తెలిపారు. నాగపూర్ టు అమరావతి, దేవరపల్లి - ఖమ్మం, సీతారామ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం జరిపిన భూసేకరణ ద్వారా నిర్వాసితులకు తగిన పరిహారం ఇప్పించడంలో సీపీఐ (ఎం) కృషి ఎనలేనిదని చెప్పారు. జిల్లాలో 3.78 లక్షల మంది రైతులకు గాను 1.20 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేయడంపై పోరాటాలు నిర్వహించామని తెలిపారు. దేశంలో మతతత్వానికి వ్యతిరేకంగా సీసీఏ, ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక ద్వారా 40 పైగా సెమినార్లు నిర్వహించామన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల్లో భాగంగా 232 కేంద్రాల్లో సభలు నిర్వహించినట్లు చెప్పారు. 2022లో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఖమ్మంలో నిర్వహించినట్లు చెప్పారు. సభలకు లక్ష మందిని సమీకరించి, ఖమ్మానికి 5 వైపుల నుంచి 30 వేల మందితో ఎరుపు ర్యాలీ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ముఖ్యఅతిథిగా హాజరైనట్లు తెలిపారు. ఇవేకాక ధరల పెంపు, పన్నుల పెంపు, బడ్జెట్లో జిల్లాకు తగిన కేటాయింపులు లేకపోవడాన్ని నిరసిస్తూ ఉద్యమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు, జర్నలిస్టుల సమస్యలపైనా సీపీఐ (ఎం) పోరాటాలు నిర్వహించిందన్నారు. 400 కేంద్రాల్లో సీతారాం ఏచూరి సంస్మరణ సభలు నిర్వహించామని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు నతనడకన సాగుతుండటం, రూ.2వేల కోట్ల అంచనా వ్యయంతో మొదలై నేడు రూ 20 వేల కోట్లకు చేరినా ప్రాజెక్టు అందుబాటులోకి రాకపోవడంపై ఉద్యమాలు నిర్వహించామన్నారు.

**ఆరుచోట్ల వైద్య శిబిరాలు**

ప్రజా పోరాటాలే కాదు ప్రజలకు సర్వీస్ అందించే విషయంలోనూ సీపీఐ (ఎం) ముందుంటుందని ప్రస్తావించారు. గత ఎనిమిది తొమ్మిది సంవత్సరాలుగా జిల్లాలో ఆరు చోట్ల పార్టీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. వీటి ద్వారా ప్రతినెల 4,000 మంది వైద్యం పొందుతున్నారని పేర్కొన్నారు. వీరికి రూ.100కే రూ.2వేలకు పైగా విలువ చేసే మందులను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికీ రూ.20 లక్షల విలువ చేసే మందులను పంపిణీ చేశామన్నారు. వరదల్లో చిక్కుకున్న జనాన్ని తన పార్టీ కార్యకర్తలు రక్షించారని, వరద బాధితులకు భోజనాలు, తాగునీరు, దుస్తులు సమకూర్చినట్లు చెప్పారు. 7000 మందికి పాత దుస్తులు అందజేసినట్లు తెలిపారు. ఈ మహాసభల్లో భాగంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. గ్రానైట్ పరిశ్రమ సంక్షోభంపై, వ్యవసాయ అనుబంధ పరిశ్రమల స్థాపన, ఖమ్మంలో విశ్వవిద్యాలయం ఏర్పాటు, నిమ్స్ తరహా వైద్య కళాశాల, ఆరు గ్యారంటీల అమలుపై తీర్మానం చేస్తామని వెల్లడించారు. విలేకరుల సమావేశంలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై. విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి వ్యతిరేక దినోత్సవం వారోత్సవాలు




ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త

అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ (సి సి ఆర్) నేషనల్ ఎన్జీవో సంస్థ ఖమ్మం సెంట్రల్ కమిటి సభ్యులు బింగి రాజేష్ , జిల్లా కో ఆర్డినేటర్ %ు% ప్రోగ్రాం కన్వీనర్ కోట. రవి చంద్ర భూపాల్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అవినీతి నిరోధకశాఖ కార్యాలయంలో ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ మహేష్ ని కలిసి వినతి పత్రాం ను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతిపై సామాన్య ప్రజలకు అవగాహన కల్పించడం మరియు అవినీతికి వ్యతిరేకంగా పోరాటంలో వారిని భాగస్వామ్యం చేయడమే అవినీతి నిరోధక వారోత్సవాన్ని పాటించడం యొక్క ముఖ్య లక్ష్యం అని వారు తెలిపారు. అవినీతి చేస్తూ పట్టుబడ్డ ప్రభుత్వ ఉద్యోగుల పై చర్యలు తీసుకోవడం మరియు ఏసీబీ బోర్డుల ఏర్పాటు గురించి అందించిన వినతి పత్రంలో కోరటం జరిగింది. ఈ కార్యక్రమం లో నూతన సభ్యులు సయెద్ జానీ పాషా గారికి జాయినింగ్ లెటర్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సభ్యులు తాటి మురళి కృష్ణ, డి.నాగయ్య, టి. రామకృష్ణ, మరియు సయెద్ జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ భర్త పై ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మండిపాటు

### మేయర్ నీరజకు ఫిర్యాదు

### కార్పొరేటర్ భర్త కార్పొరేషన్ ఉద్యోగి



ఖమ్మం టౌన్ నీలగిరి వార్త:

ఖమ్మం నగరంలోని 40వ డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్లు సర్వే సరిగా జరగటం లేదని ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా స్థానిక కార్పొరేటర్ భర్త దాదే సతీష్ వచ్చిన సర్వే సిబ్బందితో కుమ్మక్కయి ప్రభుత్వాని తప్పుదు దోవ పట్టిస్తున్నారని 40వ డివిజన్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు వాపోయారు . దాదే సతీష్ తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు సర్వే చేపిస్తున్నాడని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ పూను కొల్లు నీరజ కు వినతి పత్రాన్ని అందించారు . సతీష్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడని , మున్సిపాలిటీ కార్యాలయంలో కాంట్రాక్టర్ వర్కింగ్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్నాడని ఫిర్యాదు చేశారు. అతను పై విచారణ చేపట్టి తగు చర్యలు తీసు కోవాలని అలాగే సర్వే చేసే సిబ్బందిని మార్చాలని కోరారు . ఈ కార్యక్రమంలో 40వ డివి జన్ కాంగ్రెస్ కాంటెస్ట్ కార్పొరేటర్, డివిజన్ ఇంచార్జి గడ్డికొప్పుల ఆనందరావు , డివిజన్ అధ్యక్షులు అబ్దుల్ ఆహాద్ , నాయకులు అజీమ్ , జావిద్ , గోపి , సమీర్ , సన్నీ , మధు , యాసిన్ , సంపత్ , జిలాని రామకృష్ణ , రెహమాన్, అబ్బాస్ తదితరులుపాల్గొన్నారు .

# అయ్యప్ప సుమాంజలి ఐదవ ఎడిషన్ ప్రారంభించిన అయ్యప్ప స్వామి సుమాంజలి అధ్యక్షుడు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

స్వామి శరణం స్వామి శరణం అయ్యప్ప సుమాంజలి పిన్న వారి స్ట్రీట్ వరంగల్ అధ్యక్షులు గందె నవీన్ కుమార్ సోమవారం ఉదయం లకు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అయ్యప్ప సుమాంజలి అధ్యక్షులు గందె నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్, వరంగల్ ట్రాఫిక్ సీఐ రామ కృష్ణ, ఆలయ చైర్మన్ పరాశరం శ్రీనివాసచార్యులు, ఈవో రత్నాకర్ రెడ్డి, సముద్రాల సుదర్శన చార్యులు, గుమ్మడవెల్లి ఆశ్రిత్ శర్మ, పోల మహేష్ గురు స్వామి, బొమ్మల గుడి చైర్మన్ కొమ్మిని రాజేందర్ గురు స్వామి ,అయ్యప్ప సుమాంజలి ఐదవ ఎడిషన్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలోగురుస్వాములు శ్రీరాముల సురేష్, దాసరి కృష్ణ, పుప్పాల శ్రీనివాస్, నూకరాజు అశోక్ శర్మ, అవురుపల్లి శ్రీకాంత్, దయ్యాల కృష్ణ, చిట్యాల మధు, యాద మురళీ, రచర్ల జగన్, గని కిరణ్, అఖిల్ అయ్యప్ప, స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ

సత్తుపల్లి నీలగిరి వార్త

శని, ఆదివారం రోజులలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఆరవ మహాసభలు సత్తుపల్లి నందు ఘనంగా జరిగాయి. ఈ మహాసభలలో రాబోయే రెండు సంవత్సరాలకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా.దుర్గాభవాని పరిశీలకులుగా ,రాష్ట్ర కార్యదర్శి బి.రాజు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. జిల్లా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా షేక్. రంజాన్ , పారుపల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా బుర్రి. వెంకన్న, షమీ కోశాధికారిగా వల్లంకొండ. రాంబాబు, కార్యదర్శులుగా యం. నర్సయ్య, డి.నాగేశ్వరరావు, వి.వి. రామారావు, కె.నిర్మలాకుమారి, పి.సురేష్,బి.రాందాస్, యస్.కె.నాగూర్ వలి, యస్.కె.ఉద్దండ్ షరీఫ్, కె.పద్మ, సి.హెచ్.రోజా, జి. రామకృష్ణ, ఎ.కోటేశ్వరరావు, డి.ఉమామహేశ్వరరెడ్డి, కె. విజయ్ కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా యన్. సుధాకర్ రావు, ఆడిట్ కమిటీ సభ్యులుగా ఆర్.అరవింద్ కుమార్, కె.వెంకటేశ్వరరావు, జి.డి.ఎస్.వి రమణ, వి. శ్రీనివాసరావు తదితరులు ఎన్నికయ్యారు.

జిల్లా కమిటీ సభ్యులుగా 119 మందిని, ఆఫీస్ బేరర్లుగా 19 మందిని, ఆడిట్ కమిటీ సభ్యులుగా 05 గురిని మహాసభలలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

కింది తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

1.నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత ఫెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.

2.పెండింగ్లో ఉన్న కరువు భత్యాలను విడుదల చేయాలి.

3.తెలంగాణ రెండవ పిఆర్సీ నివేదిక తెప్పించి, మెరుగైన ఫిట్మెంట్తో జులై 2023 నుండి అమలు చేయాలి.

4.కేజీబీవీ,యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలి. ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలి.

5.ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లోని పండిట్, పీఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలి.

6.ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులన్నింటినీ వెంటనే విడుదల చేయాలి.

7.ప్రాథమిక విద్య బలోపేతానికి నర్సరీ తరగతులు, కెజి



తరగతులు ప్రాథమిక పాఠశాలల్లో ప్రవేశపెట్టాలి. తరగతికి ఒక టీచర్ ఉండేలా చూడాలి.

8.నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి. శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలి.

9.ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలి.

10.మధ్యాహ్న భోజన ధరలను పెంచాలి, నెలనెలా బిల్లులు విడుదల చేయాలి.

11.ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు పదోన్నతులు నిర్వహించాలి.

12.ఎస్ఎస్సి స్పాట్ పైకం బకాయిలు వెంటనే చెల్లించాలి.

13.జిపిఎఫ్ స్లిప్పులను అప్డేట్ గా వెబ్సైట్లో ఉంచాలి. టిఎస్ జిఎల్ఐ, జిపిఎఫ్ చెల్లింపుల్లో జాప్యాన్ని నివారించాలి. 14.రిటైర్ అయిన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలి.

15.పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచాలి.

16.గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి.గురుకుల టైం టేబుల్ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉపయోగపడే విధంగా సవరించాలి.

17.మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు నిర్వహించాలి.

18.గురుకుల, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులందరికీ 10 హెడ్ ద్వారా వేతనాలు చెల్లించాలి.

# మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి

### లేనిపక్షంలో మరో పోరాటానికి సిద్ధం.

### కళ్యాణ వెంకటేశ్వరరావు హెచ్చరిక.



ఖమ్మం టౌన్ నీలగిరి వార్త

డిసెంబర్ 16 ఖమ్మం నగరం ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2003లో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన కార్మికులకు సరుకులు మొత్తం స్కూళ్లకు ప్రభుత్వమే సరఫరా చేసి వేతనం నెలకు 10,000 ఇస్తామని హామీ ఇచ్చారని. హామీ వంద రోజులలో అమలు చేస్తామని చెప్పారు. అధికారం చేపట్టి ఒక సంవత్సరం కావస్తున్న నేటి వరకు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ అమలు చేయలేదని వెంటనే ప్రస్తుతం జరిగే అసెంబ్లీ సమావేశాలలో మధ్యాహ్న భోజన కార్మికులకు బడ్జెట్ కేటాయించి పదివేల వేతనామాలు చేయాలని లేని పక్షంలో మరో పోరాటానికి సన్నద్ధమవుతామని సిఐటియు




జిల్లా ప్రధాన కార్యదర్శి కల్యాణ వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

మధ్యాహ్నం భోజన కార్మికుల యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు మధ్యలో బోయిన కార్మికులు భారీ ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు.

పెండింగ్ లో ఉన్న 9, 10 తరగతి సంబంధించిన 14 నెలల వంట బిల్లులను వెంటనే విడుదల చేయాలని పది నెలల నుండి కోడిగుడ్డు బిల్లులు విడుదల చేయాలని గత ప్రభుత్వం పెంచిన 2000 వేతనాన్ని పెండింగ్లో వేతనం వెంటనే వేయాలని అట్లాగే గత మూడు నెలల పెండింగ్ వంట బిల్లులు వెంటనే వేయాలని డిమాండ్ చేశారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వ సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ సప్లై చేయాలని కాటన్ శారీస్ రెండు ఇవ్వాలని ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు రుణాలను రెండు లక్షల వరకు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ 20 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్ శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పిన్నింటి రమ్య సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, తిరుమలాయపాలెం మండల కన్వీనర్ వసపొంగు వీరన్న, ఏన్కూర్ మండల కార్యదర్శి ఏర్పుల రాములు కారేపల్లి మండల కన్వీనర్ కే.నరేంద్ర మధ్యాహ్నం జిల్లా నాయకులు భద్రమ్మ, రాధమ్మ, శ్రీలక్ష్మి, వరలక్ష్మి, గంగమ్మ, దుంపల లక్ష్మి, పద్మ, రాణి పాల్గొన్నారు.

# టైపు రైటింగ్, షార్ట్ హ్యాండ్ ఎగ్జామినేషన్ సెంటర్ మార్పు

### విద్యార్థుల కలవరం

### ఖమ్మం నుంచి మార్చడంపై ఆందోళన

ఖమ్మం టౌన్, నీలగిరి వార్త:

ఖమ్మంలో ఉన్న టైపు రైటింగ్, షార్ట్ హ్యాండ్ ఎగ్జామినేషన్ సెంటర్ మార్చడం పై విద్యార్థులు, అధ్యాపకుల ఆందోళన చెందుతున్నారు. ప్రతి 6 నెలలకు ఒకసారి జరిగే సాంకేతిక విద్య టైప్ రైటింగ్, షార్ట్ హ్యాండ్ ఎగ్జామినేషన్స్ సంబంధించి సుమారుగా 600 మంది విద్యార్థులు హాజరయ్యే పరీక్ష సెంటర్ గా ఖమ్మం జిల్లాకు సంబంధించి ఖమ్మం కేంద్రంగా ఉంది. గత 50 సంవత్సరాల నుండి ఎగ్జామినేషన్స్ నిర్వహిస్తున్న స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఈ ఏడాది మాత్రం ఖమ్మం పట్టణంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లేదు అన్న సాకుతో మరో చోటకు మార్చనుంది. జిల్లా కేంద్రం కావడం అనేక ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్నప్పటికీ విద్యార్థులను ఇబ్బందికి గురి చేసే విధంగా రానున్న జనవరి-2025 లో జరిగే ఎగ్జామినేషన్ కి సంబంధించి నోటిఫికేషన్ లో ఖమ్మం పట్టణం నుండి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న మధిర పాలిటెక్నిక్ కళాశాల ఎగ్జామినేషన్ సెంటర్ గా అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయంతో అనేక మంది విద్యార్థిని , విద్యార్థులు దిగ్భ్రాంతికి గురై ఆందోళన చెందుతున్న పరిస్థితి నెలకొంది. ఈ విషయంపై రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ అధికారులకు అనేక మార్లు



విద్యార్థులు, ఇన్స్టిట్యూషన్ యాజమాన్య అధ్యాపకులు వినతి పత్రం అందజేశారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు స్వయం ఉపాధి నిమిత్తం, ప్రస్తుత ప్రభుత్వం ఇస్తున్న అనేక నోటిఫికేషన్లలో ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాలని లక్ష్యంతో నేర్చుకుంటున్న ఈ టైపు రైటింగ్, షార్ట్ హ్యాండ్ విద్యపై సాంకేతిక విద్య శాఖ తీసుకున్న నిర్ణయంతో ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వపరంగా మాకు న్యాయం చేసి ఖమ్మం పట్టణంలో సెంటర్ ను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వ తగు చర్య తీసుకోవాల్సిందిగా విద్యార్థులు కోరుతున్నారు. సాంకేతిక విద్యాశాఖ స్పందించాలని సోమవారం విద్యార్థులు ప్లకార్డులతో అభ్యర్థించారు.



# అంగన్వాడీ కేంద్రానికి వితరణ



ఖమ్మం , నీలగిరి వార్త :

నగరంలో 51వ డివిజన్ బురహాన్ పురం1వ అంగన్వాడీ కేంద్రం లో వంశీకృష్ణ పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడి కేంద్రానికి బీరువా బహుకరణ చేశారు. ఈ కార్యక్రమానికి కార్పోరేటర్ శీలంశెట్టి రమావీర భద్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. నరసింహారావు కవిత దంపతులు. అంగన్వాడీ కేంద్రమునకు బీరువాను బహుకరించడం జరిగింది. విలాసాగర్ కృష్ణ- పద్మ దంపతులు వేయింగ్ మిషన్ అందజేశారు. సాయి, సంధ్య దంపతులు, వాటర్ ఫిల్టర్ కానుకగా అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రమా వీరభద్రం అంగన్వాడి లో పౌష్టికాహారం తినాలి అని చెప్పారు. ఆరోగ్య లక్ష్మీ పథకం గురించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాధిక, అంగన్ వాడీ టీచర్ కె శ్రీదేవి, సుస్మిత, అయా అరుణ, పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# నేడు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఖమ్మం : నీలగిరి వార్త



ఖమ్మం నగరం శ్రీనగర్ కాలనీలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం రూరల్ , తిరుమలాయపాలెం మండలాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారుల చెక్కులను మంగళవారం ఉదయం 11గంటలకు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. లబ్ధిదారులతో పాటు ఆయా మండలాల ముఖ్య నాయకులు పాల్గొనాలని కోరారు.

# జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్ -2 పరీక్షలు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్16:

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 15, 16 నాడు 2 రోజుల పాటు నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లాలో 28 వేల 101 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలకు హాజరయ్యేందుకు వీలుగా మొత్తం 85 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలు సజావుగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన చేసినట్లు, ప్రతి కేంద్రం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ తెలిపారు. అంతకుముందు సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ స్థానిక ఎస్ఆర్%ు%బిజిఎన్ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ప్రతి అభ్యర్థికి ప్రత్యేకంగా ఓఎంఆర్ షీట్ లను పబ్లిక్ సర్వీస్ కమీషన్ తయారు చేసిందని, పరీక్షలకు అభ్యర్థి రాకపోయినా సంబంధిత అభ్యర్థి బెంచ్ పై ఓఎంఆర్ షీట్ పెట్టారో లేదో కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డ్ సభ్యుడిగా నియమితులైన యారం పిచ్చిరెడ్డిని సన్మానించిన తిరుపతి చంటి

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర కనీసవేతనాల సలహా మండలి సభ్యుడిగా సారపాక ఐటీసీ పేపర్ పరిశ్రమలోని ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ యారం పిచ్చిరెడ్డి నియామకాంకాగా సభ్యులుగా కార్మిక సంఘాలకు చెందిన ప్రతినిధులుగా సారపాక ఐటీసీ (ఐఎన్టీయూసీ) నుంచి ఎన్నికైన యారం పిచ్చిరెడ్డిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా తిరుపతి చంటి మాట్లాడుతూ.. పారిశ్రామిక ప్రాంతమైన పినపాక నియోజకవర్గం లో రాష్ట్రస్థాయిలో ఈ పదవి దక్కటం మనకెంతో గర్వకారణం అని పిచ్చిరెడ్డికి పదవి నియామకం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి. చైర్మన్ జనక ప్రసాద్ కి ధన్యవాదాలు తెలిపారు. పిచ్చి రెడ్డి కార్మికుల పక్షాన నిలబడి హక్కులు సాధించే విధంగా పోరాడాలని కోరారు. త్వరలో జరగబోతున్న ఐ టి సి ఎన్నికల సమయంలో ఇలాంటి పదవి రావడం హర్షణీయమన్నారు. ఐఎన్టీయూసీ నమ్ముకున్న ఏ కార్మికుడు నష్టం జరగబోదని భవిష్యత్తులో సారపాక ఐటిసి జరగబోయే ఎన్నికల్లో ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాలని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలోఐ ఎన్ టి యు సి నాయకులు కార్యకర్తలు కార్మికులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..